


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి గురువారం 26 ఆగస్టు 2021 సంపుటి : 03 సంచిక :23 పేజీలు : 4 వెల : రూ 3-00


## సీఎం జగన్ సమక్షంలో న్యుమోకోకల్ కాంజుగేట్ వ్యాక్సిన్ డ్రైవ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో న్యుమోకోకల్ కాంజుగేట్ వ్యాక్సిన్ (పీసీవీ) డ్రైవ్‌ను వైద్యారోగ్యశాఖ అధికారులు బుధవారం ప్రారంభించారు. సీఎం జగన్ సమక్షంలో వైద్యాధికారులు నెలల చిన్నారికి పీసీవీ వ్యాక్సిన్‌ను వేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ తర్వాత మంత్రుల సమక్షంలో అన్ని జిల్లాలలో టీకా కార్యక్రమం ప్రారంభమైంది. కాగా న్యూమోనియా వ్యాధితో రెండేళ్ల లోపు చిన్నారుల ఎక్కువగా మృతి చెందుతున్న నేపథ్యంలో అందుబాటులోకి వచ్చిన న్యూమో కాకల్ కాంజుగేట్ వ్యాక్సిన్ తో శిశుమరణాలు గణనీయంగా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రతీ చిన్నారికి మూడు డోసుల టీకా ఇవ్వనున్నారు. ఈ ఏడాది 5 లక్షల మందికి పైగా చిన్నారులకి వ్యాక్సిన్ వేయాలని వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. ఆరు వారాలు నిండిన 5,45,506 మంది చిన్నారులకి ఈ ఏడాది న్యూమోనియా తొలి డోసు వేయనున్నారు. ఇక 14 వారాలు నిండిన 4,09,130 మంది చిన్నారులకి రెండవ డోసు....తొమ్మిది నెలల నిండిన 68188 మంది చిన్నారులకి బూస్టర్ డోసు ఇవ్వనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. పిల్లలకు సంబంధించి ఇప్పటివరకు తొమ్మిది రకాల వ్యాక్సిన్‌లను ప్రభుత్వం అందిస్తోంది. తాజాగా కొత్తగా ఇస్తున్న న్యుమోకోకల్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాక్సిన్‌లు పిల్లలకు ఇవ్వనుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ఆళ్ళ నాని, విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్తగా 1,601 కరోనా కేసులు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 71,532 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 1,601 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటలలో కరోనా బారిన పడి 16 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 13,766 కు చేరింది. గత 24 గంటల్లో 1,201 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,78,364 మంది ఏపీలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బుధవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 14,061 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 20,06,191 కు చేరింది. ఏపీలో ఇప్పటి వరకు 2,62,70,356 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌పై తుది తీర్పు వచ్చే నెలకు వాయిదా

హైదరాబాద్: ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై సీబీఐ కోర్టు తీర్పును వచ్చే నెల 15కి వాయిదా వేసింది. తెలుగు రాష్ట్రాల్లో జగన్‌కు జైలా.. బెయిలా? అనేది హాట్ టాపిక్‌గా మారింది. దీంతో నేడు తీర్పు



వెలువడు?తందని.. ఏం జరుగుతుందో చూడాలని తెలుగు రాష్ట్రాల ప్రజలు చాలా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ ఉత్కంఠకు బుధవారం కూడా తెరపడలేదు. వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు దాఖలుచేసిన ఈ పిటిషన్‌పై జూలై ఆఖరులో వాదనలు ముగిశాయి. తీర్పును అప్పటినుంచి కోర్టు రిజర్వు చేసింది. ముఖ్యమంత్రిగా తనకుండే అధికారాలను ఉపయోగించి.. జగన్ బెయిల్ షరతులు ఉల్లంఘిస్తున్నారని రఘురామ ఏప్రిల్ మొదటి వారంలో దాఖలు చేసిన పిటిషన్‌లో ఆరోపించారు. బెయిల్ రద్దుచేసి ఆయనపై ఉన్న కేసులను శరవేగంగా విచారించాలని కోరారు. సీఎం హోదాలో జగన్ వివిధ కారణాలు చెబుతూ, కోర్టుకు హాజరు కాకుండా డుమ్మా కొడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇక దీనిపై తీర్పు వచ్చే నెల 15న అయినా వస్తుందో రాదో వేచి చూడాలి.

# గణాంకాలు, అంకెలతో సంబంధం లేకుండా అప్రమత్తంగా ఉండాలి: సీఎం జగన్



అమరావతి: కరోనా వైరస్‌పై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. తాడేపల్లిలోని తన నివాసంలో బుధవారం సీఎం జగన్ స్పందన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కోవిడ్ నివారణ చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణ, గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ అర్బన్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణంపై సమీక్ష చేశారు. గృహ నిర్మాణాలు, ఇళ్ల పట్టాల పంపిణీపై మంత్రులు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కరోనాపై నిర్వహించిన సమీక్షలో సీఎం జగన్ మాట్లాడారు. 'గణాంకాలు, అంకెలతో సంబంధం లేకుండా మనం కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. నిరంతరం పర్యవేక్షణ, సమీక్షచేయాలి. కోవిడ్‌తో సహజీవనం చేయాల్సిన పరిస్థితి. సగటున 1300 కేసులకు పడిపోయినప్పటికీ మనం జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలి. రివకరీ రేటు 98.63 శాతం, వీక్లీ పాజిటివిటీ రేటు 2.07శాతం

### కలెక్టర్లు, ఎస్పీలతో స్పందన వీడియో కాన్ఫరెన్స్

ఉన్నప్పటికీ మనం అప్రమత్తంగానే ఉండాలి. కోవిడ్ మార్గదర్శకాలను పాటించాలి. పాటించకపోతే కఠినంగా వ్యవహరించాలి. పెళ్లిళ్లలో 150కి మించి ఉండకుండా చూడాలి. విద్యాసంస్థల్లో ఎస్ఓపీలను తప్పకుండా పాటించాలి. ఫోకస్‌గా టెస్టింగ్ చేయాలి. ఇంటింటికీ సర్వేలు కొనసాగాలి. ఎవరికి లక్షణాలు ఉన్నా పరీక్షలు చేయాలి. ఎవరికైనా లక్షణాలు ఉన్నాయని టీచర్‌చెప్తే... మార్గదర్శకాల ప్రకారం అక్కడ పరీక్షలు చేయాలి. విద్యార్థులకే కాదు, వారి తల్లిదండ్రులకు కూడా వెంటనే పరీక్షలు చేయాలి. 104 టోల్‌ఫ్రీ వన్ స్టాప్ సొల్యూషన్ కావాలి. నిరంతరం పర్యవేక్షణ చేయాలి. నిర్దేశించుకున్న ఎస్ఓపీలను పాటించాలి. ఎవరైనా ఫోన్‌చేసినప్పుడు నిర్దేశించుకున్న ప్రోటోకాల్స్ పాటించాలి. కోవిడ్ తగ్గింది కాబట్టి పట్టించుకోకుండా ఉండే పరిస్థితి ఉండకూడదు. 'థర్డ్ వేవ్ వస్తుందో, లేదో తెలియదు గానీ మనం మాత్రం సన్నద్ధంగా ఉండాలి. కార్యాచరణ ప్రకారం ముందుకు సాగాలి. ఆస్పత్రులను, సిబ్బందిని సన్నద్ధంగా ఉంచుకోవాలి. నర్సులకు శిక్షణ కూడా ఇవ్వాలి. బెడ్లను అందుబాటులో ఉంచుకోవాలి. ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో పీఎస్ఏ ప్లాంట్లు అందుబాటులోకి వస్తున్నాయి. ఆక్సిజన్ సిలిండర్లు, కాన్‌సంట్రేటర్లు అందుబాటులో ఉంచుకోవాలి. 100 బెడ్లు దాటిన ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా పీఎస్ఏ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి. ఇప్పటివరకూ 71,03,996 మందికి డబుల్ డోస్, 1,18,53,028 మందికి సింగిల్‌డోస్ వ్యాక్సిన్లు ఇచ్చాం. 85 శాతం ప్రజలకు డబుల్‌డోస్ ఇచ్చేంతవరకూ కూడా అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతం 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉన్నవారికి వ్యాక్సిన్లపై దృష్టి పెట్టాలి. సచివాలయాన్ని యూనిట్‌గా పెట్టుకుని ప్రతి ఇంటిలో ఉన్నవారికీ వ్యాక్సిన్లు పూర్తిచేసేలా ముందడుగు వేయండి. దీనివల్ల వ్యాక్సిన్ల వృథాను అరికట్టగలుగుతాం. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి. వర్షాకాల సమావేశాల్లో వచ్చే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి. మలేరియా, టైఫాయిడ్, డెంగీ, చికెన్‌గున్యా తదితర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అన్నిరకాల చర్యలు తీసుకోండి. పారిశుధ్యంపై కూడా శ్రద్ధ పెట్టండి' అని సీఎం జగన్ తెలిపారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన ఎన్ఆర్‌జీఎస్ డబ్బును మన ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోందని సీఎం జగన్ చెప్పారు. కేంద్రం నుంచి కూడా మనకు నిధులు రావాల్సి ఉందని, 15 రోజుల్లో ఈ చెల్లింపులపై దృష్టిపెడుతున్నట్లు చెప్పారు. ఎన్ఆర్‌జీఎస్ పనులపై పూర్తిగా దృష్టిపెడితే గ్రామం రూపు రేఖలు పూర్తిగా మారుతాయని పేర్కొన్నారు. 'కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఐటీడీ పీఓలు, సబ్ కలెక్టర్ల అందర్నీ గ్రామ, వార్డు సచివాలయాల్లో తనిఖీలు చేయమని చెప్పాం. ఈ విషయంలో మంచి పురోగతి చూపారు. తనిఖీలు చేసేటప్పుడు ఎలాంటి ప్రోటోకాల్ పాటించాలో చెప్పాం.

## ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారుస్తున్నాం: మంత్రి ఆదిమూలపు

తిరుపతి: పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయంను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారుస్తున్నామన్నారు.



విద్యా సంవత్సరంను కాపాడాల్సి ఉందని, తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకొని పిల్లల్ని పాఠశాలలకు పంపాలని సూచించారు. పిల్లల హాజరు శాతం పెరుగుతుందని భావిస్తున్నామన్నారు. ఏపీలోని నాలుగు జిల్లాలో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. కోవిడ్ పరీక్షలు పెంచాలని అధికారులకు చెప్పామని, ఈ మేరకు కలెక్టర్లకు మార్గదర్శకాలు జారీ చేశామని చెప్పారు. అధిక ఫీజులు వసూలును కట్టడి చేస్తూ.. కొత్త ధరలని నిర్ణయిస్తూ జీవో నంబర్లు 53, 54 ఇచ్చామని తెలిపారు. అధికంగా ఫీజులు వసూలు చేస్తే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలో ఫీజుల నియంత్రణ కమిటీ పనిచేస్తుందని మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు.

## ఏపీ బడుల్లో కరోనా టెన్షన్

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో కరోనా టెన్షన్ పట్టుకుంది. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని బడుల్లో కరోనా కేసులు బయటపడుతున్నాయి. విజయనగరం జిల్లా బొబ్బిలిలో కరోనా కలకలం రేగింది. జయప్రకాష్ పురపాలక ప్రాథమిక పాఠశాలలో కరోనా పరీక్షలు చేశారు. ఈ పరీక్షల్లో 10 మంది విద్యార్థులకు కరోనా సోకినట్లు రిపోర్టు వచ్చింది. ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కరోనా బారిన పడిన వారి సంఖ్య 12కు చేరింది. పీవీఆర్ బాలికల హైస్కూల్‌లో ఇద్దరు పదవ తరగతి విద్యార్థులు, ఓ ఎనిమిదవ తరగతి విద్యార్థినికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఇప్పటికే ఒంగోలు




డీఆర్ఎం మున్సిపల్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడితో సహా నలుగురు ఉపాధ్యాయులు, ఐదుగురు విద్యార్థులకు కరోనా పాజిటివ్‌గా తేలింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు కరోనా బారిన పడుతున్నారు. దీంతో తోటి విద్యార్థులు, స్కూల్ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. విద్యార్థులు భయం,భయంగా బడికి వెళుతున్నారు. అక్టోబర్‌లో కోవిడ్ థర్డ్ వేవ్‌పై నిపుణుల హెచ్చరికల నేపథ్యంలో పాఠశాలల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బ్యాంకర్లతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ




న్యూఢిల్లీ : క్లీన్, స్మార్ట్ బ్యాంకింగ్‌ను వ్యవస్థీకరించేందుకు ఉద్దేశించిన సంస్కరణల ఎజెండాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బుధవారం ప్రారంభించారు. ఎన్‌హాన్స్‌డ్ యాక్సెస్ అండ్ సర్వీస్ ఎక్సలెన్స్ (ఇఎఎస్ఇ 4.0) పేరుతో ఈ ఉమ్మడి సంస్కరణల ఎజెండాను ప్రభుత్వ రంగ బ్యాంకుల కోసం రూపొందించారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల అధిపతులతో నిర్మల సీతారామన్ బుధవారం ముంబైలో సమావేశమయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ బ్యాంకుల వార్షిక పని తీరును సమీక్షించామని చెప్పారు. స్వయం సమృద్ధ భారత్ ప్యాకేజీ, కోవిడ్-19 సంబంధిత ప్యాకేజీల అమలును సమీక్షించినట్లు తెలిపారు. ఉద్దీపన వేగానికి అనుగుణంగా ప్రతి జిల్లాలోనూ రుణ వితరణ కృషిని బ్యాంకులు చేపడతాయని చెప్పారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో కష్టమర్ల అవసరాలు ఉన్నప్పటికీ, బ్యాంకుల విలీన ప్రక్రియకు ఎటువంటి విఘాతం కలగలేదన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బీ) సమష్టిగా చాలా బాగా పని చేస్తున్నాయన్నారు. మార్కెట్‌కు రాగలమని, నిదులను సేకరించగలమని ఈ బ్యాంకులు నిరూపించాయన్నారు. ఈశాన్య రాష్ట్రాల కోసం ప్రత్యేకంగా ఓ ప్రణాళికను రూపొందించాలని పీఎస్‌బీలను కోరామన్నారు. ఈశాన్య రాష్ట్రాల లాజిస్టిక్స్, ఎగుమతుల అవసరాలను ప్రత్యేకంగా చూడాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించినట్లుగా, ఈశాన్య రాష్ట్రాల్లోని ఆర్గానిక్ పండ్ల రంగం డిమాండ్‌కు తగినట్లుగా బ్యాంకులు వ్యవహరించాలన్నారు. ఈశాన్య రాష్ట్రాల ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని తెలిపారు. 'ఒక జిల్లా-ఒక ఎగుమతి' ఎజెండాను అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేయాలని బ్యాంకులను కోరినట్లు తెలిపారు. బిహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లో కరంట్ అకౌంట్ సేవింగ్స్ అకౌంట్ (సీఏఎస్ఏ) డిపాజిట్లు పెరిగిపోతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతాల్లో వ్యాపారాభివృద్ధికి రుణాలు అందుబాటులో ఉండేలా చూడాలని బ్యాంకులను కోరారు.

## వైఎస్సార్ తెలంగాణ పార్టీలోకి నరాల సత్యనారాయణ

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వైయస్ షర్మిల

హైదరాబాద్ తెలంగాణ, సామాజిక ఉద్యమకారుడు, జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి నరాల సత్యనారాయణ వైఎస్సార్ తెలంగాణ పార్టీలో చేరారు. బుధవారం పార్టీ అధినాయకురాలు వైయస్ షర్మిల సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. సత్యనారాయణ గతంలో జనసేన పార్టీ తరపున ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ జన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరమ్, తెలంగాణ మేధావుల ఫోరమ్ అధ్యక్షుడిగానూ ఉన్నారు. ఈ సందర్భంగా నరాల సత్యనారాయణ మాట్లాడుతూ... తెలంగాణలో వైయస్ఆర్ పాలన



తిరిగి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణకు షర్మిల వంటి బలమైన నాయకురాలు అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తోందని, కుటుంబ పాలనతో ప్రజలు విసిగెత్తి పోయారని తెలిపారు. హామీలను అమలు చేయడంలో కేసీఆర్ విఫలం అయ్యారని దుయ్యబట్టారు. వైయస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండగ చేసి చూపించారన్నారు. తెలంగాణలో దాదాపు 50కి పైగా సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించి, రైతులకు సాగు నీరు అందించిన మహనీయుడు వైయస్ఆర్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ర్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి, , వైయస్ఆర్ విగ్రహాల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ నీలం రమేశ్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

గురువారం 26 ఆగస్టు 2021

## సొంత ఇంట్లోనే చుక్కలు

తాలిబన్లు? ఇప్పుడు ఈ పేరు వింటేనే యావత్ అంతర్జాతీయ సమాజం వెన్నులో వణుకు పుడుతోంది. అగ్రరాజ్యమైన అమెరికా సైతం ఆచితూచి మాట్లాడుతోంది. సంయమనం, నిగ్రహం పాటిస్తోంది. బ్రిటన్, ఫ్రాన్స్ వంటి పాశ్చాత్య దేశాలదీ దాదాపు అదే పరిస్థితి. ఇక చిన్న దేశాల పరిస్థితి చెప్పనక్కర్లేదు. పరిస్థితిని గమనిస్తూ వేచి చూసే ధోరణిని అవి అవలంబిస్తున్నాయి. అఫ్గానీలు క్షణమొక యుగంగా భయం భయంగా గడుపుతున్నారు. వారిని చూస్తే బతికుంటే బలుసాకు తినవచ్చన్న పాత తెలుగు సామెత గుర్తుకు వస్తోంది. తమ పరిస్థితి గురించి కాకుండా బిడ్డల భవితవ్యం గురించి వారు ఆందోళన చెందుతున్నారు. వారిని ఏదో ఒక విధంగా దేశం దాటించేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ఇదీ స్థూలంగా ఇప్పుడు అఫ్గాన్ పరిస్థితి. అఫ్గాన్ లోని మొత్తం 34 ప్రావిన్స్ లకు గాను 33 తాలిబన్లకు దాసోహమన్నాయి. కానీ ఒకే ఒక్క ప్రావిన్స్ ఎదురొడ్డి ధైర్యంగా నిలిచింది. దాని పేరు పంజ్ షేర్ ప్రావిన్స్. దీని వైపు కన్నెత్తి చూడటానికి కూడా తాలిబన్లు భయపెడుతున్నారు. ప్రపంచమంతా తాలిబన్లను చూసి భయపడుతుండగా వారు మాత్రం 'పంజ్ షేర్' పేరు తలచుకోవడానికే భయపడుతున్నారు. ఇంతకీ పంజ్ షేర్ ప్రావిన్స్ ఏమిటి? వారిని చూసి తాలిబన్లు ఎందుకు భయపడుతున్నారు? ఎందుకు వారి జోలిపోవడం లేదన్న ప్రశ్నలు ఆసక్తి కలిగిస్తాయి. అహఫ్గాన్ రాజధాని నగరం కాబూల్ కు ఈశాన్యాన సుమారు వంద కిలోమీటర్ల దూరంలో పంజ్ షేర్ ప్రావిన్స్ విస్తరించి ఉంది. పర్షియన్ భాషలో పంజ్ షేర్ అంటే అయుదు సింహాలు అని అర్థం. అందుకే దీనికి అయిదు సింహాల గడ్డ అన్న పేరు కూడా ఉంది. పర్వతాలు, కొండలు, గుట్టలు, లోయలు, అడవులతో ఈ ప్రాంతం విస్తరించి ఉంటుంది. ప్రకృతి పరమైన అందాలతో ఈ ప్రాంతం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఎల్లప్పుడూ పచ్చదనం సంతరించుకుంటుంది. ఇక్కడి ప్రజల్లో స్వతంత్ర భావాలు, ఆత్మ గౌరవం ఎక్కువ. పోరాట పటిమా ఎక్కువే. ఎవరూ తమ మీద పెత్తనం చెలాయించడాన్ని అంగీకరించరు. 1970–80 ప్రాంతాల్లో నాటి సోవియట్ యూనియన్ (ప్రస్తుత రష్యా) దండయాత్రను సైతం ఇక్కడి ప్రజలు విజయవంతంగా తిప్పికొట్టారు. ఇప్పుడు తాలిబన్లనూ తమవైపు కన్నెత్తి చూడనీయడం లేదు. పంజ్ షేర్ వ్యవహారాల్లో తలదూర్చితే కొరివితో తల గోక్కోవడమేమన్న సంగతి తాలిబన్లకు బాగా తెలుసు. పంజ్ షేర్ జనాభా (1.73 లక్షలు) తక్కువైనప్పటికీ వారు పోరాటానికి ఎప్పుడూ ముందుంటారు. 1996–2001 మధ్య కాలంలో తాలిబన్లు దేశాన్ని పాలించినప్పటికీ ఈ ప్రాంతం జోలికి పోలేదు. వీరివద్ద సుశిక్షితులైన సైన్యం ఉండటమే ఇందుకు కారణం. వీరినే నార్తరన్ అలయన్స్ (ఉత్తర ప్రాంత కూటమి) అని వ్యవహరిస్తారు. దీనికి నాయకుడు అహ్మద్ షా మస్సౌద్. 2001లో అల్ ఖైదా ఆయనను హతమార్చింది. ప్రస్తుతం ఆయన కుమారుడు అహ్మద్ షా మస్సౌద్ జూనియర్ దీనికి నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత దేశ ఉపాధ్యక్షుడు అమ్రుల్లా సాలేహ్ ఈ ప్రాంతవాసే. అందువల్లే అధ్యక్షుడు లేనప్పుడు ఉపాధ్యక్షుడే అధ్యక్షుడిగా వ్యవహరిస్తారని ఆయన ధైర్యంగా ప్రకటన చేశారని అఫ్గాన్ వ్యవహారాల నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఆయన పంజ్ షేర్ నుంచే వ్యవహారాలు కొనసాగిస్తున్నారు. సాలేహ్ ప్రకటనను ఇప్పటివరకు తాలిబన్లు ఖండించకపోవడం గమనించదగ్గ విషయం. తాలిబన్లు పవిత్రమైన ఇస్లాంకు వక్ర భాష్యం చెబుతున్నారని ఇస్లాం వ్యక్తి స్వేచ్చను గౌరవిస్తోందని, మహిళల పట్ల వివక్ష చూపడం లేదని, విద్యను ప్రోత్సహిస్తోందని ఈ ప్రాంత నాయకుడు అహ్మద్ షా మస్సౌద్ జూనియర్ చెబుతున్నారు. ఒకప్పుడు సోవియట్, తరవాత అమెరికా సేనలనే ఎదిరించిన తమకు తాలిబన్లు లెక్క కాదని ఎంతటి త్యాగాలైనా చేసి తమ ప్రాంతాన్ని కాపాడుకుంటామని చెబుతున్నారు. ఆయన వ్యాఖ్యను తాలిబన్లు గమనించినట్లే ఉంది.

# పరిపాలన గాడిన పడేనా

విజయవాడచ ఆగస్టు25, (న్యూస్ పల్స్): కరోనా కారణంగా అస్తవ్యస్తంగా మారిన పరిపాలన ఎప్పుడు గాడిలో పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర సచివాలయానికి అధికారులు, ఉద్యోగుల హాజరు ఇప్పటికీ అంతంతమాత్రంగానే ఉంది. ఇటీవల ముఖ్య మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించి అందరూ కార్యాలయాలకు రావాలని ఆదేశించినప్పటికీ పెద్దగా ఫలితం కనిపించలేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌డ్డి అత్యంత అరుదుగా సచివాలయానికి వస్తుండటంతో ఇతర ఉన్నతాధికారులు, ఉద్యోగులు కూడా అదేబాటన నడుస్తున్నారు. మంత్రులు కూడా వారి క్యాంపు కార్యాలయాలకే పరిమితమైనారు. వర్క్ ఫ్రం హోంను కొందరు. అనారోగ్య అంశాలను దీనికి కారణంగా చెబుతున్నారు.. ఒకానొక దశలో ఉద్యోగులు, అధికారుల హాజరు పది శాతం కన్నా తక్కువే నమోదు కావడం విశేషం. ప్రస్తుతం కరోనా కొరత తగ్గుముఖం పట్టడం, అందరూ వాక్సిన్ రెండు డోసులు వేయించుకోవడంతో ఇక పాలన గాడిన పడుతుందని భావించినప్పటికీ, ఉద్యోగులు, అధికారులు మాత్రం సచివాలయానికి వచ్చేందుకు ఆసక్తి చూపించడం లేదు. సిఎం, సిఎస్‌ల ఆదేశాల తరువాత కొంత పరిస్థితిలో మార్పు వచ్చినట్లు కనిపించింది. కొద్దిరోజులుగా మళ్లీ మొదటికొచ్చింది. దీంతో మరోసారి సమీక్షించాలని సిఎస్, సిఎం భావిస్తున్నారు. హాజరు శాతం పూర్తి స్థాయికి చేరుకోకపోతే కఠినంగా వ్యవ హరించాల్సి ఉంటుందన్న సంకేతాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల్లో మళ్లీ బయోమెట్రిక్ తప్పనిసరి చేస్తూ ఆదేశాలను జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు బయోమెట్రిక్ తోనే హాజరు నమోదు చేయాలని ఏపీ సర్కార్ ప్రకటించింది. ప్రభుత్వ కార్యాలయాలలో పనితీరు మెరుగుపరిచేందుకు కీలక నిర్ణయం తీసుకున్న సర్కార్ గతంలో అమలులో ఉన్న బయోమెట్రిక్ విధానాన్ని మళ్లీ తాజాగా పునరుద్ధరించింది. కరోనా మహమ్మారి విజృంభణకు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానం అమల్లో ఉండేది. అయితే కరోనా మహమ్మారి ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందని, వస్తువుల పైన కూడా కరోనా వైరస్ బ్రతికి ఉంటుందన్న కారణంగా బయోమెట్రిక్ విధానాన్ని తీసివేశారు. వేలిముద్రలు ద్వారా హాజరు నమోదు చేసే విధానానికి స్వస్తి పలికి కరోనా బారిన పడకుండా ఉద్యోగులకు వెసులుబాటు కల్పించారు. అయితే ఇంతకాలం తొలగించిన బయోమెట్రిక్ విధానాన్ని, మళ్లీ తిరిగి పునరుద్ధరిస్తూ ఏపీ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ కీలక ఉత్తర్వులను జారీ చేశారు. కరోనా మహమ్మారి కారణంగా గత ఏడాది మే నెల నుండి బయోమెట్రిక్ హాజరుకు మినహాయింపు ఇచ్చిన ఏపీ సర్కార్, ఈ నెల 13వ తేదీన జరిగిన కార్యదర్శుల సమావేశంలో ఉద్యోగుల హాజరు నమోదుకు మళ్లీ బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీంతో సచివాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న బయోమెట్రిక్ పరికరాలను తిరిగి సిద్ధం చేయాలని ఐటీ శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులను గాడిలో పెట్టే యత్నం హెచ్ఓడి కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు, రాష్ట్ర విభాగాలు, మరియు సచివాలయాలలో తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని స్పష్టం చేశారు. అంతేకాదు నెలవారి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని కూడా సూచించారు. తాము పంపించిన ఆదేశాలను తక్షణం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడిప్పుడే కరోనా నుండి కోలుకొని తిరిగి సాధారణ స్థాయికి చేరుకునే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా ఇప్పటికే పాఠశాలలను తెరిచి తరగతులను నిర్వహించేలా చూస్తుంది ఏపీ సర్కార్. ఇక ప్రభుత్వ కార్యాలయాలలో వ్యవస్థను గాడిలో పెట్టేందుకు బయోమెట్రిక్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పరిపాలనను తిరిగి గాడిలో పెట్టేలా పలు నిర్ణయాలతో ముందుకు పోతోంది జగన్ సర్కార్. ఏపీలో నిత్యం నమోదవుతున్న కరోనా కేసులు, పాలన గాడిలో పడుతుందా ? ఇదిలా ఉంటే ఏపీలో నేటికీ కరోనా కేసులు నమోదవుతున్నాయి. గత 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 1248 కేసులు నమోదు కాగా 15 మరణాలు నమోదైనట్లుగా తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కరోనా కేసులు హెచ్చుతగ్గులు కొనసాగుతున్నాయి. భారతదేశంలో నమోదవుతున్న మొత్తం కేసులలో రోజువారి కేసుల నమోదులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టాప్ ఫైవ్ లో ఉంది. మరి ఇలాంటి సమయంలో పరిపాలనను తిరిగి గాడిలో పెట్టేందుకు జగన్ సర్కార్ చేస్తున్న ప్రయత్నం ఏ మేరకు సక్సెస్ అవుతుందో వేచి చూడాల్సిందే.

## విశాఖలో కనిపించని సాయిన్న...

విశాఖపట్టణం, ఆగస్టు 25, (న్యూస్ పల్స్)విశాఖ జిల్లాలో విజయసాయిరెడ్డి లేని వైసీపీ కార్యక్రమం అనేది జరగదు. ఈ సంగతి ఆరేళ్లుగా అందరికీ తెలిసిందే. ఆయన కనుసన్నలలోనే పార్టీ మొత్తం కలుగుతుంది. ఆయన కూడా అధినాయకత్వం మనిషిగా విశాఖలో పాలిటిక్స్ ని బాగా తిప్పుతున్నారు. ఇక ఎవరికి ఏ పదవి వచ్చినా రాకపోయినా కూడా విజయసాయిరెడ్డి వైపే అన్ని వేళ్ళూ చూపిస్తాయి. ఆయనకు అంత పట్టు ఉంది అని అంతా నమ్ముతారు. తాజాగా నామినేటెడ్ పదవులు విశాఖ జిల్లాలో చాలా మంది నేతలకు వచ్చాయి. వాటి వెనక విజయసాయిరెడ్డి ఆశీస్సులు కూడా ఉన్నాయని అంటారు. మొత్తానికి తన వారందరికీ పదవులు ఇప్పించుకున్న విజయసాయిరెడ్డి ఒక్కరంటే ఒక్క నేత ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కాకపోవడం ఆశ్చర్యంగానే ఉంది. నార్త్ వైసీపీ ఇంచార్జి కే కే రాజు అంటే విజయసాయిరెడ్డి ఎక్కువగా అభిమానిస్తారు అని చెబుతారు. ఆయన కూడా విజయసాయిరెడ్డి వీలును చూసుకునే తమ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పెట్టుకున్నారు. ఫ్లెక్సీలలో కూడా సాయన్న ఫోటోలు భారీ సైజులో వేయించారు. తీరా చూస్తే విజయసాయిరెడ్డి దుమ్మా కొట్టారు. ఆయన తీరుబాటుగా ఉన్నా కూడా ప్రియ శిష్యుడి ప్రమాణానికి రాలేదు అంటే ఏమనుకోవాలో ఎవరికీ అర్ధం కావడంలేదుట. విజయసాయిరెడ్డి ఇపుడు హైదరాబాద్ కే పరిమితం అయ్యారు. ఆయన ఢిల్లీ నుంచి ఎపుడూ విశాఖకు నేరుగా వస్తారు. విశాఖలోనే ఉంటూ ఫుల్ టైమ్ పాలిటిక్స్ చేస్తారు. అలాంటి విజయసాయిరెడ్డి చాన్నాళ్ళుగా హైదరాబాద్ ఇంటిని విడిచి రావడంలేదు. ఆయన విశాఖ వైపుగా కూడా తొంగి చూడడంలేదు. మరి ఆయన అలక ఎవరి మీద అన్నదే చర్చగా ఉంది. అధినాయకత్వం మీద అలిగితే కథ వేరుగానే ఉంటుంది అంటున్నారు. ఆయన చెప్పిన బాధ్యతలు అన్నీ చేసుకుంటూ వచ్చారు. కానీ ఎందుకో గ్యాప్ ఏర్పడింది అంటున్నారు. ఇక విజయసాయిరెడ్డి కొన్ని విషయాల మీద హర్ట్ కూడా అయ్యారని చెబుతున్నారు. మరి ఆయన పెదవి విప్పరు కాబట్టి ఆయన విశాఖకు దూరం కావడం బట్టి ఏదో జరిగి ఉంది అనుకోవాలేమో. ఇక విజయసాయిరెడ్డి పూర్తిగా ఢిల్లీకే పరిమితం అవుతారా అన్న మాట కూడా వైసీపీలో వస్తోంది. ఆయన గల్లీ రాజకీయాలకు అతి పెద్ద ఫుల్ స్టాప్ పడిపోతోంది అని కూడా అంటున్నారు. విజయసాయిరెడ్డి వల్ల లోకల్ గా పార్టీ బాగానే లాభం పొందింది కానీ మైనస్సులు కూడా ఉంటాయి. దాంతో హై కమాండ్ వాటిని పట్టుకుని విజయసాయిరెడ్డికి విశాఖకు దూరం కావాలని ఆదేశించిందా అన్నది కూడా చర్చ సాగుతోంది. మొత్తానికి తన ప్రమాణ స్వీకారానికి రాని గురువు వద్దకు హైదరాబాద్ దాకా వెళ్ళి మరీ శిష్యుడు కే కే రాజు ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏం చెప్పారో కానీ విశాఖ వైసీపీ మాత్రం ప్రస్తుతం కొంత నిరాశలోనే ఉంది.

## ఏపీలో మైండ్ గేమ్ స్టార్ట్...

విజయవాడ, ఆగస్టు 25, (న్యూస్ పల్స్)పీలో జగన్ కి జనాదరణ లేనే లేదు అంటోంది టీడీపీ అనుకూల మీడియా. జగన్ పని అయిపోయింది అని టీడీపీ నేతలు పెద్ద సౌండ్ చేస్తున్నారు. ఇక చంద్రబాబు లాంటి వారు అయితే వచ్చే ఎన్నికల్లో 150 సీట్లకు తక్కువ కాకుండా మనవే గెలవబోతున్నామని భారీ స్టేట్మెంట్ లు పార్టీ సమావేశాల్లో ఇచ్చేస్తున్నారు. నెల రోజుల వరకూ ఈ హడావుడి సైకిల్ పార్టీలో లేదు, ఇపుడే సడెన్ గా జగన్ గ్రాఫ్ ఎలా పడిపోయింది, టీడీపీకి ఇంత ధీమా హఠాత్తుగా ఎలా వచ్చింది, ఇంతకాలం మౌనమే మా భాష అన్న మాజీ మంత్రులు ఇపుడు వైసీపీ వారే తమ వైపు క్యూ కడుతున్నారు అని ఎందుకు అంటున్నారు అన్నదే చూడాలిపుడు. ఏపీలో జగన్ బలం తగ్గింది అని చెప్పడానికి సరైన ఆధారాలు లేవు కానీ ఈ మధ్య వచ్చిన ప్రఖ్యాత ఇండియా టుడే సర్వే మాత్రం జగన్ ర్యాంకుని బాగా తగ్గించేసింది. దానికి వేరే ఇతర కారణాలు కూడా ఉన్నాయి. కానీ అది ఇపుడు టీడీపీకి దాని అనుకూల మీడియాకు బ్రహ్మాస్త్రంగా మారిపోయింది. ఆ సర్వే వచ్చిన వెంటనే లోకల్ యాప్ సర్వే అంటూ మరోటి టీడీపీ వారు సోషల్ మీడియాలో వదిలిపెట్టారు. ఈ సర్వే ప్రకారం ఏకపక్షంగా టీడీపీ ఏపీలో గెలుస్తుందిట. ఇలా వారానికో సర్వేను ఇక మీదట వదులుతారని అంటున్నారు. అంటే దీని అర్థం పరమార్థం ఒక్కటే. ఏపీలో జగన్ గాలి పూర్తిగా పోయింది అని చెప్పడమే. ఇక సందట్లో సడేమియా అన్నట్లుగా వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామ క్రిష్ణం రాజు కూడా ఒక సర్వే చేశామని చెబుతున్నారు. ఆ సర్వే ప్రకారం చూస్తే ఇప్పటికిపుడు ఏపీలో ఎన్నికలు పెడితే వైసీపీకి యాభై సీట్లు మాత్రమే వస్తాయట. అన్నింటి కంటే ఆశ్చర్యం ఏంటి అంటే నర్సాపురం ఎంపీ సీటులో తాను జగన్ పోటీ చేస్తే జగన్ దారుణంగా ఓడిపోతాడు అని రఘురామ జోస్యం వదులుతున్నారు. మరి ఇది ఎంతవరకూ నిజం అంటే తాను గట్టిగానే సర్వే చేయించాను అని ఆయన చెప్పుకుంటున్నారు. జగన్ మేలు కోరే కార్యకర్తను అని సెటైరికల్ గా చెప్పుకునే రఘురామ సర్వే సారం ఇదన్న మాట. ఏపీలో టీడీపీ భేషైన పాలన, జగన్ అసమర్ధత రెండూ ప్రజల ముందు ఉన్నాయని చంద్రబాబు అంటున్నారు. ఈసారి జనాలకు ఏం చెప్పకపోయినా కూడా టీడీపీకే వారు ఓటు వేస్తారు అని కూడా బాబు అంటున్నారుట. మొత్తానికి సర్వేల ప్రభావమో మరేమో తెలియదు కానీ చంద్రబాబు మాత్రం కళ్ళు మూసుకుంటే చాలు టీడీపీ రాజ్యం వచ్చేసినట్లే అంటున్నారుట. మరి ఏపీలో ఇదే ఏడాది వరసగా జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో వైసీపీ సాధించిన ఏక పక్ష విజయాలు, తిరుపతి ఉప ఎన్నికలో బంపర్ విక్టరీ ఇవన్నీ గాలికి కొట్టుకుపోవాల్సిందేనా. ఏపీలో వైసీపీ పని అయిపోయింది. ఆ పార్టీ నేతలే మా వద్దకు వస్తున్నారు అంటూ మాజీ హోం మంత్రి చినరాజప్ప తాజాగా చేస్తున్న ప్రకటనలకు అర్ధమేంటి. ఇదంతా మైండ్ గేమ్ లో భాగమా. లేక టీడీపీకి నిజంగా పెరిగిన బలమా. లేక అనుకూల మీడియా రాతలతో వచ్చినా వాపా? వేచి చూడాల్సిందే.

## జంక్షన్ లో వాసిరెడ్డి



గుంటూరు, ఆగస్టు 25, (న్యూస్ పల్స్)మె వైసీపీలో చాలా ముందుగానే చేరిపోయారు. ఆమె జగన్ కి అత్యంత నమ్మకస్థురాలైన నాయకురాలిగా కూడా పదేళ్ళుగా పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్నారు. ఆమెకు ఎమ్మెల్యే కావాలని ఆశ ఉండేది. అయితే అది నెరవేరలేదు. కనీసం ఎమ్మెల్సీగా అయినా జగన్ పంపిస్తారు అనుకుంటే ఆ ముచ్చటా తీరలేదు. అయితే ఆమె అభీష్టానికి ఆమె భావాలకు తగిన పదవే దక్కింది. అదే మహిళా కమిషన్ చైర్ పర్సన్. వాసిరెడ్డి పద్మ ఈ పదవిలో రెండేళ్ళుగా పనిచేస్తున్నారు. ఆమెలో వామపక్ష భావజాలం ఎక్కువ. అయితే వైసీపీ లాంటి పార్టీలలో ఆమె ప్రస్థానమే కాస్త ఆశ్చర్యకరం. కానీ ఆమె గట్టిగా మాట్లాడుతారు. ఉన్నది ఉన్నట్లుగా చెబుతారు అని పేరు. ఇదిలా ఉంటే ఏపీలో మహిళల మీద దాడులు జరుగుతున్నాయని విపక్షాలు ప్రచారం చేస్తున్నాయి. ఈ ఏడు రక్షాబంధన్ దినోత్సవ వేళ కూడా విపక్ష నాయకులు ఏపీలో మహిళలకు భద్రత లేదు అన్న అంశాన్నే హైలెట్ చేస్తూ గ్రీట్ చేయడం బట్టి చూస్తే వారు ఎంతలా ఈ ఇష్యూని ఫోకస్ చేస్తున్నారో అర్ధమవుతోంది. ఇక ఏపీలోనే కాదు దేశంలో చాలా చోట్ల కూడా మహిళల మీద దాడులు జరుగుతున్నాయి. చట్టాలు ఎన్ని ఉన్నా కూడా పెరిగిన సాంకేతికత కూడా దానికి మరో కారణంగా ఉంది. ఈ నేపథ్యంలో మహిళా సమస్యల మీద తక్షణం స్పందించాల్సిన కీలకమైన మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ కి కూడా ఈ దాడులు ఒక సవాల్ గా ఉన్నాయి. ఏపీలో మహిళల మీద అఘాయిత్యాలు జరుగుతున్నాయని విపక్షాలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. అధికార పక్షం నుంచి డిఫెండ్ చేసుకోవడానికి పెద్దగా ఎవరూ లేరన్న పరిస్థితి ఉంది. దాంతో ఆత్మ రక్షణలో ప్రభుత్వం పడిపోతోంది. ఈ నేపథ్యంలో వాసిరెడ్డి పద్మ ముందుకు వచ్చారు. బహుశా ప్రభుత్వ వర్గాల సూచనలతోనే ఆమె జిల్లా టూర్లు వేస్తున్నారు అనుకోవాలి. ఆమె మేధావులు, మహిళా సంఘాలతో కలసి మహిళా సాధికారిత మీద డిబేట్లు ప్రతీ జిల్లాలో నిర్వహిస్తున్నారు. అదే సమయంలో మహిళా భద్రత విషయం మీద కూడా ప్రభుత్వాన్ని వెనకేసుకుని వస్తూ మాట్లాడుతున్నారు. గత చంద్రబాబు హయాంలో ఏపీలో దారుణాలు మహిళల మీద జరిగినా కూడా స్పందించారా అంటూ ఆమె నిగ్గదీస్తున్న తీరు విపక్షాలకు కొంత ఇరకాటమే అని చెప్పాలి. ప్రభుత్వంలో ఉన్నపుడు అన్ని కళ్ళూ అటు వైపే ఉంటాయి. అందరూ అటే చూస్తారు కూడా. ఇక మరో వైపు విపక్ష టీడీపీకి అతి పెద్ద బలం అనుకూల మీడియా. దాంతో ఏ చిన్న ఘటన జరిగినా క్షణాలలో దాన్ని హైలెట్ చేస్తూ సర్కార్ మీద బురద జల్లేస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి ఇది కక్కలేక మింగలేక అన్నట్లుగా ఉంది. దాంతో ఇపుడు మళ్లీ వాసిరెడ్డి పద్మ లాంటి వారి అవసరం వచ్చింది అంటున్నారు. ఆమె వైసీపీ అధికార ప్రతినిధిగా ఉన్నపుడు బాగానే విపక్షాన్ని ఢీ కొట్టేవారు. ఇపుడు కూడా ఆమె వాయిస్ పెంచాల్సిన పరిస్థితి ఉంది అంటున్నారు. దీంతో ఆమె కూడా పొలిటికల్ గా హైలెట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## కాపులు కామ్ అయిపాయారే...

కాకినాడ, ఆగస్టు 25, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కాపు సామాజికవర్గం బలంగా ఉంది. గెలుపోటములను శాసించే స్థితిలో ఉంది. అయినా గత రెండున్నరేళ్లుగా కాపుల వాయిస్ రాష్ట్రంలో పెద్దగా విన్పించడం లేదు. నిజం చెప్పుకోవాలంటే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాపు నేతలు సైలెంట్ అయ్యారు. కాపు రిజర్వేషన్ల అంశం మరుగున పడిపోయింది. మొన్నటి వరకూ ఈ అంశాన్ని భుజానికెత్తుకున్న ముద్రగడ పద్మనాభం సయితం కాడి వదిలేశారు. ఇటీవల జగన్ ప్రభుత్వం ఈబీసీలకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిపై కూడా కాపుల నుంచి స్పందన లేదు. చంద్రబాబు అధికారంలో ఉండగా కాపు సామాజికవర్గం నుంచి నిత్యం విమర్శలే విన్పించేవి. ముఖ్యంగా ముద్రగడ పద్మనాభం మొదలు కొని ఛోటా మోటా నేతల వరకూ ఒంటికాలు మీద లేచేవారు. చంద్రబాబు కాపు వ్యతిరేకి అన్న ముద్రను బలంగా వేయగలిగారు. జగన్ తన పాదయాత్ర సమయంలోనే కాపు రిజర్వేషన్లు తన పరిధిలో లేవని చెప్పారు. అది తన వల్ల కాదని కూడా తేల్చి చెప్పారు. అయినా ఎన్నికల్లో కాపు సామాజికవర్గం జగన్ వెంటే ఉందన్నది అర్ధమవుతుంది. ఇక కాపు సామాజికవర్గానికి జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారు. బలమైన కాపు నేతలంతా ఇప్పుడు వైసీపీలో చేరిపోయారు. పదవులను పొందారు. అందుకే కాపు రిజర్వేషన్ల అంశం మరుగున పడింది. అదే సామాజికవర్గానికి చెందిన పవన్ కల్యాణ్ సయితం కాపు రిజర్వేషన్ల గురించి పెద్దగా పట్టించుకోక పోవడం కూడా జగన్ కు కలసి వచ్చిందనే చెప్పాలి. పదవులు పొందిన వారు మౌనంగా ఉండగా, విపక్షంలో ఉన్న నేతలు సయితం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ అంశాన్ని పక్కన పెట్టారు. మొత్తం మీద జగన్ హయాంలో కాపులు కామ్ గా ఉండటానికి కారణం పదవులను ఎరవేయడమేనన్న విమర్శలు విన్పిస్తున్నాయి

## ఆదానీకి భావనపాడు... ప్రాజెక్టు

శ్రీకాకుళం, ఆగస్టు 25, (న్యూస్ పల్స్)భావనపాడు పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చినట్లుగా సంకేతాలు కనిపిస్తున్నాయి. పోర్టు నిర్మాణానికి 'రైట్స్' సంస్థ రూపొందించిన పోర్టు లేఅవుట్‌కు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ కొన్ని మార్పులు సూచించడంతో కేంద్రానికి ఆమోదయోగ్యంగానే ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి వచ్చిన సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భూసేకరణకు సంబంధించి మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ప్రత్యేక కార్యదర్శి కరికాల్ వలన్ తాజాగా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు లేఖ రాశారు. పోర్టు నిర్మాణానికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ, జిరాయితీ, అసైన్డ్, అటవీ, ఉప్పు భూములను ఎంతమేర సేకరించాలో లేఖలో పేర్కొన్నారు. పోర్టు నిర్మాణానికి 3,970 ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భావనపాడు పోర్టు నిర్మాణంపై రైట్స్ సంస్థ రూపొందించిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (డిపిఆర్)ను ప్రభుత్వం గతేడాది ఆగస్టు 25వ తేదీన ఆమోదించింది. పోర్టు నిర్మాణానికి 2,960 ఎకరాలు అవసరమని పేర్కొంది. ఈ డిపిఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు అందజేసింది. లేఅవుట్‌లో కొన్ని మార్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. దీంతో, కొత్త లేఅవుట్‌కు అనుగుణంగా మరో 1,010 ఎకరాలను సేకరించాల్సి ఉంది. ఇందులో 234.44 ఎకరాలు అటవీ భూమి, 2.99 ఎకరాల ఉప్పులు భూములు ఉన్నాయి. వీటిని మినహాయించి 772.57 ఎకరాలను సేకరించాలని జిల్లా అధికారులకు సూచించారు. అటవీ, ఉప్పు భూముల క్లియరెన్స్ కోసం ఎపి మారిటైం బోర్డు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి వివరాలు సమర్పించింది. వాటికి ఇంకా క్లియరెన్స్ రావాల్సి ఉంది. భావనపాడు పోర్టు నిర్మాణ, నిర్వహణకు 2018లో టెండర్లు పిలిచారు. టెండర్లను అదానీ పోర్ట్సు దక్కించుకుంది. నిర్మాణానికి ముందుకు రావడంతో 2019 జనవరిలో గ్రామసభ నిర్వహించి అదే ఏడాది జనవరి, ఫిబ్రవరిలో నాలుగు పర్యాయాలు భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేశారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ప్రక్రియ నిలిచిపోయింది. ఎన్నికల తర్వాత వైసిపి అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం వల్ల తాము నష్టపోతామంటూ, ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నామంటూ అదానీ పోర్ట్సు ప్రకటించింది. దీంతో, రాష్ట్ర ప్రభుత్వమే పోర్టు నిర్మించాలని నిర్ణయించి భావనపాడు పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసింది. ఒక్కో అడుగు వేస్తూ ప్రస్తుతం భూసేకరణ వరకు తీసుకొచ్చింది. గత ఒప్పందంలోని కొన్ని అంశాలను అదానీ పోర్ట్సుకు అనుకూలంగా మారిస్తే, మళ్లీ ముందుకు వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

# వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి

విజయవాడ ఆగస్టు 25, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో బుధవారం ఉదయం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. విశాఖపట్నం గాజువాక ఎయిర్ పోర్ట్ షీలా నగర్ మధ్య జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఆనందపురం నుండి శ్రీహరిపురం లో ఉన్న స్టాక్ పాయింట్ కి వ్యాన్ లో కోళ్లు తీసుకువస్తుండగా ప్రమాదం జరిగింది. వ్యాన్ ఎయిర్పోర్ట్ జాతీయ రహదారిపై ఆగి ఉన్నలారీని అతి వేగంగా వెనకనుంచి బలంగా ఢీ కొట్టింది. వ్యాన్ లో ఉన్న ఇద్దరు యువకులు మృతి చెందారు. వ్యాన్ డ్రైవర్ కి స్వల్ప గాయాలయ్యాయి.. ఈ సంఘటన తెలుసుకున్న గాజువాక పోలీసు వారు.. సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి పంచనామా నిర్వహించిన అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కి తరలించారు.మరో ఘటన ప్రకాశం జిల్లా లో జరిగింది. కొనకనమిట్ల మండలం గార్లదిన్నె దగ్గర గూడ్స్ బాలేరో వాహనం నుండి జారి కిందపడి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరిని హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందారు. సుమారు పది మందిగా పైగా ప్రయాణిస్తున్న వాహనం పొదిలి మండలం అక్కచెరువు గ్రామంలో ఓ పెళ్ళికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది.

# కుళ్లాయిస్వామి పేరిట ఫేక్ అకౌంట్

అనంతపురం ఆగస్టు 25, (న్యూస్ పల్స్ అనంతపురం జిల్లా నార్పల మండలం శ్రీ గూగుడు కుళ్లాయిస్వామి పేరు తో ఫేస్ బుక్ లో ఫేక్ అకౌంట్ ఓపెన్ చేశారని నార్పల ఎస్సై వెంకట ప్రసాద్ వెల్లడించారు. గూగూడు స్వామి భక్త మహాశయులకు విజ్ఞప్తి గూగుడు కుళ్లాయిస్వామి ఫేసుబుక్ అకౌంట్ నందు స్వామి వారి చావిడి ఒక ప్రక్కన కూలిపోయిందని పెట్టిన పోస్ట్ అవాస్తవమని అన్నారు. భక్తాదులేవరు దీనికి స్పందించి ఎవరు వాళ్ళు చెప్పిన ఫోన్ నెంబర్ కు నగదు పంపవద్దని సూచించారు. ఏమైనా విరాళాలు ,కానుకలు సమర్పించవలసిన వారు ఆలయ కార్యనిర్వహణాధికారి కానీ ఆలయ సిబ్బందికి ఇచ్చి అందజేసి తగిన రసీదు పొందవలసిందిగా కోరారు. ఇలాంటి వాటికి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఇటుకల పల్లి సిఐ భాస్కర్ గౌడ్ హెచ్చరించారు.

# అక్కివలసలో ఉద్రిక్తత

శ్రీకాకుళం ఆగస్టు 25, (న్యూస్ పల్స్శ్రీకాకుళం జిల్లా ఏచ్చెర్ల మండలం అక్కివలస గ్రామ పరిధిలో ఉన్న నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్ విస్తరణలో భాగంగా ఈ రోజు కాలుష్య నియంత్రాని మండలి ప్రజాభిప్రాయ నిర్వహించారు. ప్రజలనుంచి పూర్తిగా వ్యతిరేకత వస్తుందని ముందస్తు భారీగా పోలీసులు మోహరించారు. సభకి వచ్చే ప్రజలు పోలీసులు ను చూసి బయపడి వెనక్కి వెళ్లిపోయారు. ఇప్పటికే గాలి, నీరు, భూగర్భజలాలు, కెమికల్స్ తో కలుషితం అయ్యాయి. త్రాగడానికి నీళ్లు లేక కిలో మీటర్ల దూరం నడిచి వెళ్ళి తీసుకువస్తున్నాం. ఇప్పుడు కంపేని విస్తరణ జరుగుతుందని చెబుతున్నారు. ఈ కంపేని విస్తరణ మాకొద్దని స్థానిక గ్రామస్థులు డిమంగ్ చేస్తున్నారు.

# ఇందిరా శోభన్ ఉపాధి భరోసా యాత్ర

హైదరాబాద్ ఆగస్టు 25, (న్యూస్ పల్స్ఇటీవల వైకాపా తెలంగాణ పార్టీనుంచి బయటకు వచ్చిన ఇందిరా శోభన్ హుజురాబాద్ లో ఉపాధి భరోసా యాత్రకు సిద్ధమైయారు. బుధవారం గన్ పార్క్ లోని అమర వీరుల స్థూపానికి ఆమె పూలమాలలు వేసి మీడియాతో మాట్లాడారు. ఈనెల 27నుంచి ఫీల్డ్ అసిస్టెంట్స్, నర్సులు, గెస్ట్ లెక్చరర్లకు మద్దతుగా ఉపాధి భరోసా యాత్ర చేయాలని నిర్ణయించుకున్నాను. కాంగ్రెస్ సహా ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరే ఆలోచన లేదు. ప్రజా సమస్యలే అజెండాగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి సిద్దమవుతున్నాను. మంత్రి హరీష్ రావు భజాలపై తుపాకీ పెట్టి ఈటల రాజేందర్ ను కాల్చాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. హుజురాబాద్ ఉప ఎన్నిక బాధ్యతలు కేటీఆర్ కు ఎందుకు ఇవ్వటంలేదో కేసీఆర్ చెప్పాలని అన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో నేను పోటీ చేయను. నిరుద్యోగుల తరుపున మాత్రమే పోరాటం చేస్తాను. ధనిక రాష్ట్రాన్ని అప్పులు తెలంగాణ తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్, హరీష్ రావుకు దక్కుతోందని ఆమె విమర్శించారు

# ఎర్రచందనం దుంగలు స్వాధీనం

చిత్తూరు ఆగస్టు 25, (న్యూస్ పల్స్ చిత్తూరు జిల్లా కె వి బి పురం మండలం పరిధిలో రెండు సంఘటన ల్లో 42 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడం, ఇద్దరు స్మగ్లర్లు ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతపురం రేంజ్ డీఐజీ కాంతి రాణా టాటా నేతృత్వంలో ఎస్పీ మేడా సుందరరావు ఆదేశాలు మేరకు మంగళవారం రాత్రి కెవిబి పురం మండలం లోని రెండు ప్రాంతాలకు రెండు టీమ్ లను కూంబింగ్ నిమిత్తం పంపించారు.ఆర్ ఎస్ ఐ కె.సురేష్ బాబు, ఏ ఆర్ ఎస్ ఐ మహేష్ నాయుడు టీమ్ మండలం లోని వల్లూరు నుంచి కూంబింగ్ చేపట్టారు. నారాయణ వనం లోని రిజర్వు ఫారెస్టు గరిగమిట్ట ప్రాంతంలో కొంతమంది ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా వల్లూరు కు చెందిన పొలయ్య (52) పట్టుబడగా, మిగిలిన వారు పారిపోయారు.ఈ ప్రాంతంలో16 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును సి ఐ సుబ్రహ్మణ్యం నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మరో సంఘటనలో ఆర్ ఎస్ ఐ విశ్వనాథ్ బృందం కలత్తూరు ఫారెస్ట్ బీట్ పరిధిలో మైలు చెరువు సమీపంలోని అటవీ ప్రాంతంలో కొందరు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు.అయితే దావల వెంకటయ్య అలియాస్ పొట్టోడు (37) పట్టు బడగా మిగిలిన వారు పారిపోయారు. పారిపోయిన వారిలో వల్లూరు కు చెందిన మురళి, వినయ్, ఉదయ్, పాతపాలెంకు చెందిన సుబ్బులు, చిరంజీవి, వెంకటయ్య ఉన్నట్లు పట్టుబడిన వ్యక్తి ద్వారా తెలిసిందని సి ఐ వెంకట్ రవి తెలిపారు. పట్టుబడిన ఎర్ర చందనం విలువ 50 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు.ఈ ఆపరేషన్ లలో సిఐ లు సుబ్రహ్మణ్యం, చంద్ర శేఖర్, వెంకట్ రవి కీలకంగా వ్యవహరించారు.



# వంగలపూడి అనిత సైడ్ ట్రాక్

విశాఖపట్టణం, ఆగస్టు 25, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీలో కొన్ని పదవులు అచ్చి రావు అంటారు. అందులో తెలుగు యువత, తెలుగు మహిళ రాష్ట్ర పదవులను ఎక్కువగా చెప్పుకుంటారు. ఈ పదవులు అలంకరించిన వారి రాజకీయ జీవితం సాఫీగా సాగిన ఉదంతాలు లేవు. ఎన్టీయార్ హయాంలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు తెలుగు యువత అధ్యక్షుడిగా ఉండేవారు. కానీ ఆయన జాతకం బాగాలేక రాష్ట్ర మంత్రి పదవి నుంచి ఢిల్లీ రాజకీయాలకు బదిలీ అయిపోయి ఆ మీదట ఏమీ కాకుండా పోయారు. ఇక హరిక్రిష్ణ కూడా తెలుగు యువత పదవి చేపట్టి ఆఖరుకు రాజకీయంగా పెద్దగా బావుకున్నది ఏదీ లేదుతెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేసిన జయప్రద కానీ రోజా కానీ పార్టీని విడిచిపెట్టిన తరువాతనే రాణించారు. ఇపుడు ఈ కీలకమైన పదవి విశాఖ జిల్లాకు చెందిన వంగలపూడి అనిత నిర్వహిస్తున్నారు. ఆమె 2014 ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల వేళ ఆమెను ఏకంగా జిల్లా నుంచే దాటించి గోదావరి జిల్లాల్లో సీటు ఇస్తే ఓడిపోయారు. ఆ తరువాత ఆమెను తిరిగి తెచ్చి పాయకరావుపేటకు ఇంచార్జి చేశారు. ఇదిలా ఉంటే వంగలపూడి అనితకు ఇపుడు అక్కడ గట్టి పోటీ ఉంది. నిజానికి పాయకరావుపేట టీడీపీకి కంచుకోట. 1983 నుంచి 2004 వరకూ ఎక్కడా గ్యాప్ లేకుండా గెలుస్తూ వచ్చిన నియోజకవర్గం.ఇక 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన జిల్లా పరిషత్ మాజీ కార్యనిర్వణాధికారి గొల్ల బాబూరావు బంపర్ మెజారిటీతో గెలిచి తొలిసారి సైకిల్ కి పంక్చర్ వేశారు. జగన్ వైపునకు వచ్చిన తరువాత 2012 ఎన్నికల్లో వచ్చిన ఉప ఎన్నికల్లో మరోసారి పోటీ చేసి ఆయన గెలిచారు. 2014 ఎన్నికల్లో మాత్రం గొల్ల బాబూరావుని అక్కడ నుంచి తప్పించి జగన్ అమలాపురం ఎంపీ అభ్యర్ధిగా పంపారు. దాంతో అక్కడ నుంచి టీడీపీ తరఫున పోటీ చేసిన వంగలపూడి అనిత గెలిచారు. ఇక 2019లో బాబూరావుకే ఆ సీటు కేటాయించడంతో మళ్లీ జెండా ఎగరేశారు. వచ్చే ఎన్నికల్లోనూ తనదే విజయం

అని గొల్ల బాబూరావు గట్టిగానే చెబుతున్నారుఇదిలా ఉంటే తన సీనియారిటీని, సిన్సియారిటీని గుర్తించి మంత్రి పదవిని గొల్ల బాబూరావు కోరుకుంటున్నారు. ఆయనకు ఆ పదవి దక్కితే మాత్రం తెలుగు మహిళ వంగలపూడి అనిత ఇక్కడ గెలుపు ఆశలు పెట్టుకోవాల్సిన అవసరమే లేదు. అది కాకపోయినా కూడా జగన్ సంక్షేమ పథకాలు, గొల్ల బాబూరావుకి స్థానికంగా ఉన్న పట్టు కారణంగా వైసీపీని ఓడించడం కష్టమేనని అంటున్నారు. వంగలపూడి అనిత అయితే పాయకరావుపేట మీద దృష్టి పెట్టి బాగానే పోరాడుతున్నారు. క్యాడర్ ని చేరదీసి టీడీపీ బలాన్ని పెంచుతున్నారు. కానీ ఏపీవ్యాప్తంగా చూస్తే ఇపుడు టీడీపీ వీక్ గా ఉంది. 2024 నాటికి వేవ్ వచ్చి సైకిల్ జోరందుకుంటే ఫరవాలేదు కానీ లేకపోతే మాత్రం అనితకు ఇదే చివరి చాన్స్ అవుతుంది అన్న మాట అయితే వినిపిస్తోంది.

# కొండపల్లి గిరిజన బాలికల పాఠశాతలో అదనపు గదులు ప్రారంభం

విజయవాడ ఆగస్టు 25, (న్యూస్ పల్స్)కొండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ను బుధవారం నాడు మంత్రి పుష్ప శ్రీ వాణి తో కలసి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు అదనపు గదులను ప్రారంభించారు. తరువాత డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం లో శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం వారి పిల్లల చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతేకశ్రద్ద తీసుకుంటున్నట్లు తెలిపారు. యస్ టి సబ్ ప్లాన్ ద్వార నిధులు విడుదలతో పాటు, యస్ టి రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. మైలవరం నియోజకవర్గం లో యానాది కులాల వారీకి ఇళ్ల స్థలాలతో పాటు పక్కాగృహాల నిర్మాణం కోసం రూ 4 లక్షల రూపాయల నిధులను కూడ ట్రైబల్ వెల్ఫేర్ శాఖ నుంచి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.మంత్రి పుష్ప శ్రీ వాణి మాట్లాడుతూ విద్య వైద్యం వ్యవసాయం ఈ మూడు రంగాలకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రధమ ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్రంలో గురుకుల హస్టల్ లను అప్ గ్రెడ్ చేస్తూ సంక్షేమ పాఠశాలుగా మార్పచేస్తున్నట్లు తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా నాడు – నేడు ద్వార పాఠశాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని గిరిజన సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతేకశ్రద్ద తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏ పని చేపట్టినా దానిని చిత్త శుద్దితో అమలు చేస్తున్న నాయకులు ప్రియతమ నేత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెయస్ లక్మణరావు గారు ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యకానుక కిట్ లు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి ని శాలువాతో సత్కరించారు

# పగిడ్యాల సహకార సొసైటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారం

పగిడ్యాల ఆగస్టు 25 ఆగస్టు 25, (న్యూస్ పల్స్ నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం సహకార సొసైటీ చైర్మెన్ ఆకస్మికంగా మృతి చెందడంతొ సుమారు కొన్ని నెలల నుండి చైర్మన్ పోస్టు ఖాళీగా ఉండడంతో నందికొట్కూరు వైసిపి సమన్వయకర్త రాష్ట్ర సేవ్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జగన్ మోహన్ రెడ్డి సహాయ సహకారాలు ఆదేశాల మేరకు పగద్యాల కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ ముచ్చుమర్రి గ్రామానికి చెందిన రైతు సీరిగిరెడ్డి రామచంద్రారెడ్డి డైరెక్టర్ ప్రాత కోట గ్రామానికి చెందిన కట్టుబడి దివాన్ సాహెబ్. పేరమల్ల కమలమ్మ లను డైరెక్టర్లుగా పగిడ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్య నిర్వహణ అధికారి సయ్యద్ ఖజా మొహిద్దిన్ సొసైటీ ఆవరణంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి.. మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి. నందికొట్కూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.. అనంతరం ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ చైర్మన్ రామచంద్రారెడ్డి.. డైరెక్టర్లు సొసైటీ ద్వారా వచ్చే పథకాలను రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని. పగిడ్యాల సహకార సొసైటీ పరపతి సంఘం. సొసైటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తమపై ఉందని వారిని ఉద్దేశించి మాట్లాడారు.. సొసైటీ నుండి రైతులకు రుణాలు ఇచ్చి ఇప్పించి సకాలంలో చెల్లించే విధంగా చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.. సందర్భంగా మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన నందికొట్కూరు సమన్వయకర్త స్పోర్ట్స్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి నందికొట్కూరు నియోజకవర్గానికి అభివృద్ధి పరిచేందుకు ఈ రోజు ఒక పెద్ద అవకాశాన్ని కల్పించడం జరిగిందని అందుకు మనమందరం కలిసికట్టుగా స్వయం కృషి నిరుపేదలకు. రైతులకు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని వారు అన్నారు.. ముఖ్యంగా చెప్పాలంటే కొత్తగా ఎన్నికైన సొసైటీ చైర్మన్ రామచంద్రారెడ్డి. మండలంలోని నిరుపేద రైతులును గుర్తించి వారికి రుణాలు..

అందించి సకాలంలో కట్టించే విధంగా వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. మండలంలోని రైతులు కూడా సకాలంలో రుణాలు తీసుకుని కట్టినట్లయితే మనమందరం మంచి లబ్ధి పొంది అప్పుల బాధలు లేకుండా అధిక వడ్డీలకు తెచ్చుకోకుండా వ్యవసాయం చేసుకోవచ్చని పుల్యాలనాగిరెడ్డి వివరించారు.. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు వైసిపి నాయకులు.. చంద్రమౌళి. దాసి సుధాకర్ రెడ్డి. బూషీ రెడ్డి.. పల్లె సత్యంరెడ్డి.. పుల్యాల రామచంద్రారెడ్డి.. చల్లా శేషు. మురళీధర్ రెడ్డి.. గురుపాదరెడ్డి. ప్రాత కోట గ్రామం విద్యా కమిటీ చైర్మన్ సిలార్ సాహెబ్.. బీరవోలు వెంకటేశ్వర్లు. కురువ మల్లయ్య. మద్దిలేటి నాయుడు. అస్లాం భాష. మాజీ ఎంపిటిసి భాస్కర్. సుధాకర్. మధు.. రవి. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన రైతులు పాల్గొన్నారు

# టిటిడి స్థానిక ఆలయాల్లో ఆగస్టు 30న గోకులాష్టమి, 31న ఉట్లోత్సవం వేడుకలు

తిరుపతి ,మా ప్రతినిధి,ఆగస్టు 25 టీటీడీ స్థానిక ఆలయాల్లో ఆగస్టు 30 వ తేదీ సోమవారం గోకులాష్టమి, 31వ తేదీ మంగళవారం ఉట్లోత్సవం నిర్వహించనున్నారు. కోవిడ్ 19 వ్యాప్తి నేపథ్యంలో ఈ వేడుకలు ఆయా ఆలయాల్లో ఏకాంతంగా నిర్వహిస్తారు. తిరుచానూరులో.... తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా వున్న శ్రీకృష్ణ స్వామివారి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా ఆగస్టు 30వ తేదీ ఉదయం శ్రీ కృష్ణస్వామి మూలవర్లకు అభిషేకం,అర్చనలు మధ్యాహ్నం స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు స్వామివారు పెద్దశేష వాహనాన్ని అధిష్టించి దర్శనమిస్తారు. తరువాత గోపూజ, గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఆగస్టు 31న స్వామివారి ఉత్సవర్లకు మధ్యాహ్నం స్నపన తిరుమంజనం, సాయంత్రం స్వామివారికి ఊంజల్సేవ నిర్వహిస్తారు.నారాయణవనంలో....నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆగస్టు 30న ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, పంచాంగ శ్రవణం, శుద్ధి నిర్వహించనున్నారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు శ్రీ కృష్ణస్వామివారికి అభిషేకం, అనంతరం గోకులాష్టమి ఆస్థానం, నివేదన చేయనున్నారు. ఆగస్టు 31వ తేదీ ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 8.30 నుండి 9.30 శ్రీ కృష్ణస్వామివారికి అభిషేకం, ఆలయంలో తిరుచ్చి ఉత్సవం, సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఆలయంలో ఉట్లోత్సవం నిర్వహించనున్నారు. నాగలాపురంలో.... నాగలాపురం శ్రీ వేదనారాయణస్వామి ఆలయంలో 30 వ తేదీ ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం, శుద్ధి నిర్వహించనున్నారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు శ్రీ కృష్ణస్వామివారికి అభిషేకం, అనంతరం గోకులాష్టమి ఆస్థానం, నివేదన చేయనున్నారు.

ఆగస్టు 31వ తేదీ ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, పంచాంగ శ్రవణం జరుపుతారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఆలయంలో ఉట్లోత్సవం నిర్వహించనున్నారు.కార్వేటినగరంలో..... కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో ఆగస్టు 30వ తేదీ ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, మూలవర్లకు, ఉత్సవర్లకు తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. ఆగస్టు 31వ తేదీ ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, కొలువు, నిర్వహించనున్నారు. సాయంత్రం 5 నుండి 7.30 గంటల వరకు గో పూజ మహోత్సవం, ఉట్లోత్సవం, ఆలయంలో నిర్వహించనున్నారు.

# పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

తిరుపతి ఏ సమాజంలో అయినా దేశమేదైనా మహిళా శక్తి సమాజ శక్తిగా మారి దేశాభివృద్ధికి బలమైన శక్తి గా ఉంటుందని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 18 వ కాన్వొకేషన్ కార్యక్రమాన్ని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలపు సురేష్ ప్రసంగించారు. వర్సిటీ ఛాన్సలర్ విశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ... యువశక్తికి నాణ్యమైన విద్యను అందించడం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ను పెంపొందించడం ద్వారా దేశాన్ని బలమైన శక్తిగా రూపొందించవచ్చు అని పేర్కొన్నారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.

# ఘనంగా మంత్రాలయం రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం

## గ్రామ ప్రధాన కూడళ్లలో ప్రహ్లాదరాయులు చెక్క రథం పై ఊరేగింపు

## హెలికాప్టర్ ద్వారా మహా రథోత్సవం పై పూల వర్షం

## భారీగా తరలివచ్చిన భక్తులు

కర్నూలు ఆగస్టు 25, (న్యూస్ పల్స్) కర్నూలు జిల్లా లోని ప్రసిద్ధి పుణ్యక్షత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి గత వారం రోజులుగా ఘనంగా నిర్వహించారు. నేడు ఉత్తరాదన సందర్భంగా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థలు అద్వార్యంలొ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రహ్లాదరాయులు ను చెక్క రథోత్సవం పై ఆశీనులు చేసి గ్రామ ప్రధాన కూడళ్లలో ప్రహ్లోదరాయులను విశేష భక్తులు మంగళ వాయిద్యాలు భజ భజంత్రీలు విశేష భక్తులు నడుమ ఉరేగించారు. మహా రథోత్సవం పై శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థలు హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.. ఈ ఉత్సవాలు తిలకించేందుకు దేశ నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

# వర్షానికి కొట్టుకుపోయిన రహదారులు

## జనసేన నిరసన

చిత్తూరు ఆగస్టు 25, (న్యూస్ పల్స్)చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం కార్వేటినగరం నుంచి పచ్చికాపలం వైపు వెళ్లే రహదారి గేరిగిదొన సమీపమున గుంతల మయం తో ఉండడంతో రోడ్డుపైనే గుంతలు కనపడకుండా వర్షపు నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో ప్రమాదాలు కు నిలయంగా ఉందని గంగాధర్ నెల్లూరు జనసేన ఇంచార్జి యుగంధర్ తన ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో గుంతల మయంగా ఉన్న బురదనీళ్ళలో కూర్చుని నిరసన తెలిపారు

# ఏజెన్సీలో కింగ్ కోబ్రా హల్చల్

విజయనగరం ఆగస్టు 25, (న్యూస్ పల్స్)పార్వతీపురం మండలం చందలంగి అటవీ ప్రాంతంలో కింగ్ కోబ్రా హల్చల్ చేసింది.చందలంగి అటవీ ప్రాంతంలో ఏనుగులు బీభత్సం సృష్టిస్తుండటంతో అటవీశాఖ అధికారులు వాటిని వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నం చేశారు. వాటిని గిరిజన గ్రామాల నుంచి తరిమేస్తుండగా కింగ్ కోబ్రా పిల్ల ఒక్కసారిగా బుసలు కొట్టింది. దీంతో అటవీ శాఖ అధికారులు ఒక్కసారిగా హడలిపోయారు. కింగ్ కోబ్రా లేదని తాము అనుకుంటున్నామని అయితే చందలంగి అటవీ ప్రాంతంలో కింగ్ కోబ్రా ఉందని చెప్పుకొచ్చారు. ఇది చిన్న కింగ్ కోబ్రా అని దీని తల్లి కూడా ఇక్కడే ఉంటుందని అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు. కింగ్ కోబ్రా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

# ఆధార్ కష్టాలకు అంతేలేదు

రాజమహేంద్రవరం ఆగస్టు 25, (న్యూస్ పల్స్) స్థానిక 21 వ వార్డు టి.నగర్ ఆధార్ కార్డులు మార్పులు చేర్పుల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వద్ద సర్వర్లు పనిచేయక తెల్లవారుజామున మూడు గంటల నుంచే స్టేట్ బ్యాంక్ వద్ద స్థానిక ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. అక్కడ స్థానిక ప్రజలు జరుగుతున్న ఈ విషయం పై అడిగి తెలుసుకోగా ప్రజలు మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని ఈ రోజుల్లో రోజు రోజుకి కంప్యూటర్ల్ పని చేయక చిన్న పిల్లలు తో చాలా ఇబ్బందికి గురవుతున్నామని, ఈ సర్వేర్లు పనిచేయక, ఆడవాళ్లు అయితే ఇళ్ళలో వంట కూడా చేసుకోకుండా పస్తులు ఉండవలసిన పని దాపరిస్తుంది అని,మాఆధార్కార్డులు అప్డేట్ అయితే కనీసం రేషన్ బియ్యం అన్న తెచ్చుకొని తినే అవకాశం ఉంటుందని మా యొక్క పనులుమానుకొని20 కిలోమీటర్ల10 కిలోమీటర్లుదూరంనుంచి వస్తున్నట్టు,అనేక ఇబ్బందులు గురవుతున్నామని,కొన్ని ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు చేసి, ప్రైవేట్ కి అప్డేట్ ఇస్తే ఎటువంటి ఇబ్బందులు గురవ్వమని వేడుకుంటున్నారు ,మీడియా ద్వారా ఈ సంఘటనలు,మా ఇబ్బందులు జిల్లా కలెక్టర్, అధికారులు జిల్లా అధికారులు, తెలియజేయాలని స్థానిక ప్రజలు అంటున్నారు.

# ఊరువాడ కలుద్దాం ఆర్డీఎస్ కుడి కాలువ కి ఎనిమిది టీఎంసీల నీటిని సాధిద్దాం

కర్నూలు ఆగస్టు 25, (న్యూస్ పల్స్)స్థానిక కర్నూలులోని డాక్టర్ బ్రహ్మారెడ్డి సమావేశ భవనము నందు జరిగిన కార్యక్రమంలో భాగంగా రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ జనరల్ సెక్రటరీ రాజు, సీమ విద్యార్థి సంఘం లాజరస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామరాజు మాట్లాడుతూ మానవ నాగరికత నదీతీరాల్లో విలసిల్లింది ప్రజలకి నిధులతో ఉన్న అనుబంధం వర్ణించలేనిది నీరు పల్లెనెరుగు నిజం దేవుడెరుగు అన్నది మన వాడుకలో ఉన్న సామెత, కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉన్న నదులు వాగులు వంకలు కాలువలు విషయాలకొస్తే అగమ్యగోచరంగా ఉంది స్థానిక గోనెగండ్ల మండలం లో హంద్రీ నది ప్రవహిస్తూ వున్నది దానిపై 1980లో గాజులదిన్నె ప్రాజెక్టు ను నిర్మించారు ఈ ప్రాజెక్టు కేటాయించిన నీరు 5 టిఎంసిల నిర్మాణం చేసింది 4.5 ఎంసీ సామర్థ్యంతో తో నిర్మించారు నిల్వ ఉంచిన ది మూడు టీఎంసీలు కుడి కాలువ కింద 28 వేల ఎకరాలు భూములు ఉన్నవి అయితే ఎడమ కాలు కింద 7 వేల ఎకరాల సాగు అవుతున్నది అన్నది మన ప్రభుత్వాల అధికారుల లెక్కలు నీటి శాతం ఉన్న గోనెగండ్ల మండలం ఎండాకాలం వస్తే కనీసం త్రాగడానికి నీళ్లు లేని దుస్థితి పశువులు పక్షులు మనుషులు కరువు వస్తే ఎక్కడికి తెలియని పరిస్థితి ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న ప్రజల్ని చూస్తూ ప్రజా ప్రతినిధులు నవ్వుకుంటున్నారు తప్ప ఏ ఒక్క గ్రామానికి కూడా కనీసం తాగడానికి నీళ్లు అందించలేని దుస్థితిలో ఉన్నారు గోనెగండ్ల మండలం లో ఉండే ప్రతి గ్రామానికి తాగునీరు సాగునీరు అందించినట్లయితే ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి గ్రామము సస్యశ్యామలం అవుతుందని కోరుతున్నాము గత కొన్ని రోజుల నుండి సీమ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి గాజులదిన్నె ప్రాజెక్టు మీద నుండి స్థానిక గోనెగండ్ల మండలం ఎమ్మార్వో ఆఫీస్ వరకు పాదయాత్రగా వెళ్లి పాదయాత్రలు చేసి ఎన్నో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమానికి కి పశ్చిమ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్పందించి సహకరించి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో లో రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ ప్రణాళిక కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి , బొల్లవరం రమణారెడ్డి ఇ రమణారెడ్డి రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, అనిల్, రవివర్మ, రాయలసీమకు కళావేదిక రాష్ట్ర కోశాధికారి శివానంద, నవీన్, సీమ విద్యార్థి సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా రాఘవేంద్రుల మహారథోత్సవం

మంత్రాలయం ఆగస్టు 25,( విభారె) కలియుగ దైవం కోరిన కోరికలు తీర్చే కల్పతరువు అయిన కలియుగ రాఘవేంద్రస్వామి 350 వ. సప్తరాత్సోవాలలో భాగంగా ఉత్తర ఆరాధన రోజైనా మహారథోత్సవం బుధవారం పీఠాధిపతుల ఆధ్వర్యంలో అశేష భక్తజన వాహినికి మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ మఠంలో విశేషమైన పూజలు సేవా కర్తల సేవలు భజన మండలి భక్తి పాటలు కళాకారుల వైవిధ్యమైన వేషధారణ సాంస్కృతిక కార్యక్రమాలు , ప్రముఖుల సందర్శనాలతో రాఘవేంద్రుల సప్త రాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం రోజున మహారథోత్సవాన్ని తిలకించడానికి స్థానిక ప్రజలు,చుట్టు పక్కల గ్రామాల భక్తులే కాక ఆంధ్ర కర్ణాటక తమిళనాడు భక్తులు మంత్రాలయం చేరుకొని గ్రామదేవత మంచాలమ్మ, రాఘవేంద్ర స్వామిని దర్శనం చేసుకొని మహా రథోత్సవాన్ని తిలకించి పునీతులయ్యారు. బృందావనానికి విశేష పూజలు సప్త రాత్రోత్సవాలలో భాగంగా రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి నిర్మాల్య విసర్జనం పంచామృత అభిషేకము స్వర్ణ కవచ సమర్పణ విశేష అలంకార సంతర్పణం విశేష పుష్పాలంకరణ గావించి పీఠాధిపతులు మహా మంగళారతులు సమర్పించారు. గర్భగుడిలో పూజ మందిరంలో జయ దిగ్విజయ మూల రాముల పూజలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. రఘుపతి వేద వ్యాసదేవర పూజ , పాదపూజ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాఘవేంద్ర స్వామి మూల బృందావనంను దర్శించుకున్న భక్తులు పాద పూజ కార్యక్రమాన్ని కూడా కనులారా గాంచి పునీతులయ్యారు. ఉత్సవ మూర్తి ప్రహ్లాద రాయలకు ప్రత్యేక పూజల అనంతరం గర్భ గుడి నుండి మంగళవాయిద్యాలతో మేళతాళాలతో శ్రీ మఠం మాడవీధుల్లో కి ఊరేగింపుగా తీసుకువచ్చారు. కన్నుల పండుగ రా వసంతోత్సవం

**బృందావనానికి విశేష పూజలు**

**మహారథోత్సవంపై ఊరేగిన ప్రహ్లాద రాయలు**

**ఆకట్టుకున్న విశేషా వేషాదారులు**

పీఠాధిపతులు విశేష పూజలు అనంతరం భక్తులపై రంగులు చెల్లి వసంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రముఖులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వసంతోత్సవంలో పాల్గొన్నారు . ప్రహ్లాద రాయల ఊరేగింపు ముందు అశ్వ ప్రదర్శన భక్తులను సంబర పరిచింది. ఊరేగింపుగా ప్రహ్లాద రాయల ఉత్సవమూర్తి బహు సుందరంగా అలంకరించిన రథోత్సవం పైకి చేర్చారు. అనంతరం పీఠాధిపతులు భక్తులకు భక్తి ప్రవచనాలను భక్తులకు బోధించారు. రాఘవేంద్ర స్వామి జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం మహా రథోత్సవం మేళతాళాల మధ్య మంగళ వాయిద్యాలతో అశేష జనవాహిని మధ్య అంగరంగ వైభవంగా ముందుకు కదిలింది. ఈ మఠంలో ప్రముఖుల సందర్శన రాఘవేంద్ర స్వామి మూల బృందావనంను దర్శించుకోవడానికి పలువురు ప్రముఖులు మంత్రాలయంకు వచ్చారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త గాలి జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులతో మంత్రాలయంకు వచ్చి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి వైకాపా సీనియర్ సీతారామిరెడ్డి మంత్రాలయంకు వచ్చి దర్శించుకున్నారు. రాఘవేంద్ర స్వామి మహా రథోత్సవం రోజున వైకాపా రాష్ట్ర యువజన నాయకులు ప్రదీప్ రెడ్డి వైకాపా మండల ఇన్చార్జి విశ్వనాధ రెడ్డి మూల బృందావనాన్ని దర్శించుకుని మహారథోత్సవంలో పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పాలకుర్తి తిక్కా రెడ్డి కూడా మహారథోత్సవం రోజున రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు.

## బెల్టుషాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవు

**డీఎస్పీ వినోద్ కుమార్**

**అక్రమంగా మద్యం అమ్మితే జైలుశిక్ష తప్పదు**

**ఎసై ఐ మన్మధ విజయ్**

కౌతాళం ఆగస్టు 25,( విభారె) జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు అనుమానిత వ్యక్తుల బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిపై నిఘా ఉంచామని డివిస్పీ వినోద్ కుమార్, సీఐ పార్థసారథి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ మన్మధ విజయ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తోవి మరియు బదినేహాల్ గ్రామాలకు చెందిన 9 మంది వ్యక్తులు కర్ణాటక రాష్ట్ర చెల్లె కుడ్లుర్ చెందిన కల్లూరు సన్న అయ్యన్న అయ్యప్ప అను వ్యక్తి వద్ద ఒరిజినల్ ఛాయిస్ టెట్రా ప్యాకెట్లు 180 ఎంఎల్ మరియు 90 ఎశ్రీ గలవి తక్కువ ధరకు కొని తెల్లటి ప్లాస్టిక్ సంచులో పెట్టుకొని ఉప్పారహాల్ వైపు నుంచి మోటార్ వాహనాలు వస్తుండగా వెంటనే ఎస్ ఐ మన్మధ విజయ్ మరియు సిబ్బంది సహాయం తో వారిని చుట్టూ ముట్టి పట్టుకుని విచరించివారి వద్ద నుండి 26 బాక్సలు ఒరిజినల్ ఛాయిస్ 90 ఎంల్ 35 బాక్సలు ఒరిజినల్ ఛాయిస్ 180 ఎంల్ మొత్తం 61 బాక్సలు 4176 టెట్రా ప్యాకెట్లు 5 ద్విచక్ర వాహనాల ను 6 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడమైనది

# సముద్రం ముంచుకొస్తున్న ముప్పు

విశాఖపట్టణం, ఆగస్టు 25, (( విభారె) సముద్రం ఏదో సంకేతమిస్తోంది. విరుచుకుపడతాను.. జాగ్రత్త అంటోందా? ప్రళయకాలాన్ని ముందే సూచిస్తోందా? సముద్ర గర్భంలో ఏంటా అలజడి. అంతుచిక్కని ఈ మిస్టరీ ఇప్పుడు శాస్త్రవేత్తలనూ కలవరపెడుతోంది. వణికిస్తున్న ఈ మిస్టరీ ఏంటో అంతు చిక్కడం లేదు. తీర ప్రాంత రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒకే రోజు రెండు చిత్ర విచిత్ర పరిణామాలు కనిపించాయి. ఒకటి అంతర్వేది దగ్గర సముద్రం ముందుకు చొచ్చుకురావడం. అది కూడా 45 మీటర్ల మేర ముందుకొచ్చింది సముద్రం. అడపాదడపా సహజం అనుకుందాం? కానీ ఇదే బంగాళాఖాతం.. మరోచోట అంతే దూరం వెనక్కి వెళ్లిపోయింది.. అదే ఉప్పాడ. ఈ రెండింటికీ మధ్య దూరం.. జస్ట్ 128 కిలోమీటర్లు.. ! ఎలా సాధ్యం ఈ వింతఇదిలావుంటే ప్రస్తుతం అంతర్వేదిలో క్షణానికో రాకాసి అల ఎగసిపడుతోంది. ఎవరైనా సాగరంలో కాళ్లు పెడితే లోపలికి ఈడ్చుకెళ్లిపోతాయేమో అనిపించే స్థాయిలో అలలు కలవర పెడుతున్నాయి. సాధారణంగా అమావాస్య, పౌర్ణమి వేళల్లో ఆటుపోట్లు పెరుగుతుంటాయి. ఇప్పటికే సముద్రపు ఒడ్డున ఉన్న పలు షాపులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సముద్రం ముందుకు రావడంతో ఆందోళనలో స్థానిక తీర వాసులు ఉన్నారు. అయితే ఇప్పుడు తాజాగా మరో షాపును కూడా ముంచేసింది.అది ఖగోళ, భౌగోళిక సంబంధం. కానీ.. అనూహ్యంగా ఏంటీ సాగర మథనం.. ! సముద్రంలో భూప్రకంపనలే ఇలాంటి అలజడికి కారణమా? ఒక్కసారి సముద్ర గర్భంలో భూమి కంపించడం మొదలుపెడితే.. అది అలాగే చాలా రోజుల వరకూ కంటిన్యూ అవుతుందన్న భయాలుంటాయి.ఒకవేళ ఇదే తరహాలో భూమి కంపించుకుంటూపోతే.. ఆ తీవ్రత ఇంకాస్త పెరిగితే.. అది సునామీకి కూడా దారి తీసే అవకాశం ఉందా? వాతావరణ మార్పులపై ఇంటర్ గవర్నమెంటల్ ప్యానల్ ఎఖఅఅ ఓ భయంకరమైన రిపోర్ట్ ఇచ్చింది. వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం.. దేశంలోని 12 సిటీలు భవిష్యత్‌లో కనిపించకుండా పోతాయట. అందులో ఏపీ నుంచి విశాఖ కూడా ఉంది. గతేడాది అధ్యయనాల్లో కాకినాడ కూడా కొన్నేళ్లలో కనుమరుగు అవ్వడం ఖాయంగా తెలిసింది.తాజా రిపోర్ట్‌ల ప్రకారం? ఏపీలోని విశాఖతో పాటు ముంబై, చెన్నై, కొచ్చి, కాండ్లా, ఓఖా, భావ్‌నగర్, మంగళూరు, మార్మగోవా, పారాదీప్, ఖిధిర్‌పూర్, ట్యూటుకోరిన్.. ఈ 12 సిటీస్.. సాగరంలో మునిగిపోవడం ఖాయం అంటున్నారు పరిశోధకులు.

# వలంటీర్లు అవినీతికి పాల్పడుతున్నారు

అనంతపురం. ఆగస్టు 25, (న్యూస్ పల్స్)ఏపీలో వాలంటీర్లపై అనంతపురం ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్మకాన్ని కొంతమంది వాలంటీర్లు వమ్ముచేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కొంతమంది అవినీతికి పాల్పడుతున్నారని.. కరోనా సమయంలో ప్రజా ప్రతినిధులు బయటకు రాకపోవడాన్ని అలుసుగా చేసుకొని అవినీతికి పాల్పడ్డారన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోనే 267 మంది వాలంటీర్లను విధుల నుంచి తొలగించామన్నారు.వాలంటీర్లపై అవినీతి ఆరోపణలు వచ్చాయని.. కొంతమంది పనికిమాలినవాళ్లు డబ్బులు అడిగారని మండిపడ్డారు. కరోనా కారణంగా ప్రజా ప్రతినిధుల దగ్గరకు జనాలు వెళ్లడం లేదని.. వాలంటీర్లు దీన్ని అనుకూలంగా మార్చుకున్నారన్నారు. తమ కాల్ సెంటర్ల నుంచి ఫోన్ చేసి

పథకాలపై ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకున్నామని.. రెండేళ్లైనా మారకపోవడంతో ముగ్గురిపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు. సచివాలయ సిబ్బందిలో కూడా ఓ 10మందికి ఛార్జ్ మెమోలు ఇచ్చామని.. కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు.ముఖ్యమంత్రి జగన్ వ్యవస్థపై నమ్మకంతో పథకాల విషయంలో రాజకీయ ప్రమేయం ఉండకూడదని భావించారన్నారు కేతిరెడ్డి.కానీ కొంతమంది మాత్రం అవినీతి చేస్తున్నారని.. పథకాలకు డబ్బులు అడుగుతున్నారని తెలిస్తే వాళ్లను జైలుకు పంపిస్తున్నామన్నారు. ఎవరికైనా ఇష్టం లేకపోతే రాజీనామా చేసి వెళ్లొచ్చు.. ప్రజల్ని పీడించే కార్యక్రమం చేయకూడదన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు పీడించారనే వాళ్లను ఆ స్థానంలో ప్రజలు కూర్చోబెట్టారని.. మళ్లీ ఆ తప్పు చేయకూడదన్నారు. రాష్ట్రంలో అర్హత ఉంటే ఎవరికైనా పథకం వచ్చేస్తుందన్నారు వెంకటరామిరెడ్డి. అనర్హత ఉంటేనే లంచం అడుగుతారని.. ఎవరు తప్పు చేసినా వదిలేది లేదన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే తమకు చెప్పాలన్నారు.

# బీర్ బాటిళ్లతో కొట్టుకున్న కానిస్టేబుల్స్

ఏలూరు, ఆగస్టు 25, (న్యూస్ పల్స్)ఎవరి మధ్య అయినా ఘర్షణ చోటు చేసుకుంటే వారు మొదటగా వెళ్లేది పోలీస్ స్టేషన్‌కే. కారణం.. పోలీసులు తమ సమస్యను పరిష్కరిస్తారని, తమకు న్యాయం చేస్తారని. మరి ప్రజలకు అండగా, ఆదర్శంగా ఉండాల్సిన పోలీసులే రోడ్డుకెక్కి రచ్చ చేస్తే.. తమలో తాము కొట్టుకుంటే.. అది చూసిన జనాల్లో పోలీసుల పట్ల ఎలాంటి అభిప్రాయం వ్యక్తం అవుతుంది?..తాము ప్రభుత్వ ఉద్యోగులం, బాధ్యత గల విధుల్లో ఉన్నాం అనే విచక్షణ, జ్ఞానం మరిచి ఇద్దరు పోలీసులు పరస్పరం దారుణంగా కొట్టుకున్నారు. ఏకంగా బీరు సీసాలతో తలలపై కొట్టుకుని భీతావహ పరిస్థితిని సృష్టించారు. ఈ ఘటన పశ్చిమ గోదావరి జిల్లాలోని కాళ్ల మండలం జువ్వలపాలెంలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మురళి, సుబ్బారావు అనే కానిస్టేబుళ్లు ఆకివీడు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహిస్తున్న సమయంలోనే.. జువ్వలపాలెంలో ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.ఈ క్రమంలో పరస్పరం.. బాహాబాహీకి దిగారు. బీరు సీసాలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో కానిస్టేబుళ్లు ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిద్దరికీ స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. కాగా, మురళి, సుబ్బారావు కానిస్టేబుళ్లు ఇద్దరూ ఒకరిపై మరొకరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. కాగా, ఈ ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## కలకలం రేపుతున్న రెడ్ శాండిల్ స్మగ్లింగ్

తిరుపతి, ఆగస్టు 25, ( విభారె) ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలో ఎర్రచందనం కూలీలు కలకలం రేపారు. అడవిలో దారి తప్పి శ్రీవారి ఆలయంకు వెనుక వైపు ఉన్న మ్యూజియం దగ్గరకు నలుగురు ఎర్రచందనం కూలీలు చేరుకున్నారు. ఫేస్ రెకగ్నైజైడ్ కెమెరాలు ఈ ఎర్రచందన కూలీలను పట్టించాయి. సీసీ కెమెరాల్లో గమనించి అప్రమత్తం చేయడంతో దగ్గరలోని భద్రతా సిబ్బందిని సెంట్రల్ కమాండ్ కంట్రోల్ సిబ్బంది అప్రమత్తం చేశారు. నలుగురు ఎర్రచందనం కూలీలను అదుపులోకి తీసుకుని వారిని ప్రశ్నించారు. నలుగుర్ని ప్రశ్నించగా.. వారు ఇచ్చిన సమాచారం మేరకు మరో ఐదుగురి కోసం అటవీ శాఖ అధికారులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ‘కొండపొలం‘లో ఓబులమ్మ ప్రేమాయణం




పంజా వైష్ణవ్ తేజ్ నటించిన ఉప్పెన సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆ తరవాత ఆచితూచి వైవిధ్యం ఉన్న మంచి కథల్ని ఎంపిక చేసుకుని నటిస్తున్నారు. వైష్ణవ్ నటిస్తున్న తాజా చిత్రం ‘కొండపొలం‘. రకుల్ ప్రీత్ సింగ్ కథానాయిక. క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకుడు. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ నిర్మిస్తోంది.‘కొండపొలం‘లో మెగా సంచలనం వైష్ణవ్ తేజ్ ఫస్ట్ లుక్ ఇటీవల విడుదలై అద్భుత స్పందన అందుకుంది. అతడి మాస్ ఆహార్యం సినిమాకి ప్లస్ కానుంది. ఈ చిత్రంలో ఓబులమ్మ పాత్రలో నటిస్తున్న రకుల్ ప్రీత్ సింగ్ ఫస్ట్ లుక్ ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది.ఒక పాటలోని చిన్న పాటి విజువల్ ని ఆవిష్కరించగా అది ఎంతో మనోహరంగా హృదయాల్ని తాకింది. ప్రేయసీ ప్రియులు కొండపొలంలో ఎంతో మురిపెంగా ఒకరికోసం ఒకరు అన్నట్టు గా ప్రేమైక జీవనంలో ఉన్నారు. వైష్ణవ్ తేజ్ – రకుల్ ప్రీత్ సింగ్ జంట ఎంతో అందంగా కనిపిస్తున్నారు. రకుల్ ని ఆప్యాయంగా కౌగిలించుకుని నుదుటిపై ముద్దాడుతున్న ప్రియుడిగా వైష్ణవ్ కనిపిస్తున్నాడు. ఈ జంట తెరపై రీఫ్రెషింగ్ గా కనిపిస్తోంది. రకుల్ హాఫ్ శారీలో పల్లెటూరి భామగా కనిపిస్తుంది. ఓఓ కీరవాణి తన సంగీతంతో మళ్లీ మ్యాజిక్ చేయనున్నారని ట్యాన్ చెబుతోంది.సన్నపురెడ్డి వెంకట రామి రెడ్డి రాసిన నవల నుండి స్వీకరించిన అద్భుతమైన కథతో ఈ సినిమా తెరకెక్కింది. ఇది కొండ కోనల్లోని విలేజ్ నేపథ్యంలో అడ్వెంచరస్ మూవీగా చెబుతున్నారు. మాస్టర్ లెన్స్మెన్ జ్ఞాన శేఖర్ వివిస్ సినిమాటోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణ కానుంది.బిబో శ్రీనివాస్ సమర్పణలో సాయిబాబు జాగర్లమూడి – రాజీవ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కొంతమంది ప్రముఖ నటులు ప్రధాన పాత్రలు పోషించారు. ‘ఎపిక్ టేల్ ఆఫ్ బికమింగ్‘ అనేది కొండపొలం ట్యాగ్ లైన్. ఈ చిత్రం అక్టోబర్ 8న విడుదల కానుంది.

# ‘ఖిలాడి’ బడ్జెట్ లెక్క చెప్పి బిత్తరపోయేలా చేశాడు



ప్రచారం కోసం చెప్పారో.. నిజంగానే అంత ఖర్చు చేశారో తెలీదు కానీ.. మాస్ మహరాజ్ గా పేరున్న రవితేజ తాజాగా నటిస్తున్న చిత్రం ‘ఖిలాడి’. డింపుల్ హయాతి.. మీనాక్షి చౌదరీ నటిస్తున్న ఈ మూవీలో రవితేజ డ్యూయల్ రోల్ ప్లే చేస్తున్నారు. ఈ చిత్రానికి రాక్షసుడు దర్శకుడు రమేశ్ వర్మదర్శకత్వం వహించారు. రాక్షసుడు తర్వాత ఆయన నుంచి వస్తున్న మూవీ కావటంతో దీనిపై అంచనాలు బాగానే ఉన్నాయి. కరోనా సెకండ్ వేవ్ కు ముందే సెట్స్ మీదకు వెళ్లిన ఈ మూవీ.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్కు వేగంగా సాగుతోంది.యాక్షన్ థ్రిల్లర్ మూవీగా చెబుతున్న ఈ చిత్రం ట్యాగ్ లైన్ ‘ప్లే స్మార్ట్’. జీవితంలో డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వాలా? భావోద్వేగాలకు ప్రాధాన్యత ఇవ్వాలా? లేక రెండూ ముఖ్యమా? అని ఆలోచించేలా ఈ మూవీ ఉంటుందని చెబుతున్నారు. అయితే.. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు దర్శకుడు.ఈ సినిమా కోసం భారీగా ఖర్చు చేశామని చెప్పిన రమేశ్ వర్మ అక్కడితో ఆగకకుండా.. ఖర్చు లెక్క చెప్పి బిత్తరపోయేలా చేశారు. ఈ సినిమా కోసం రూ.65కోట్లు ఖర్చు పెట్టినట్లుగా వెల్లడించారు. ఫ్రాంక్ గా మాట్లాడుకోవాలంటే.. గడిచిన కొంతకాలంగా రవితేజ మూవీకి పెట్టాల్సిన దాని కంటే భారీగా ఖర్చు చేశారంటున్నారు. ఇంత భారీగా ఖర్చు చేయాల్సిన అవసరం ఏముందన్నది ఈ సినిమా చూస్తే కానీ తెలీదేమో?నిర్మాత తనపై నమ్మకంతో ఇంత భారీ మొత్తాన్ని ఖర్చు చేసినట్లు చెబుతున్నారు దర్శకుడు. ఖర్చు చేసే ప్రతిసారీ నమ్మకంతోనే చేస్తారు కదా? కానీ.. లెక్క తేడా వచ్చినప్పుడే.. అసలు విషయాలు బయటకువస్తాయంటున్నారు. ఏమైనా.. ఇంత భారీ ఖర్చు చేసిన ఖిలాడి ఎలా ఉంటుందన్న టాక్ ఇప్పుడు మొదలైంది. లేనిపోయింది.. ఇలాంటి చర్చ కోసమే.. రమేశ్ వర్మ ఖర్చు లెక్క చెప్పారా ఏంటి?

# ఆమె ముద్దుసీన్లు చేస్తే వాళ్లకు అస్సలు నచ్చేది కాదట

గ్లామర్ ప్రపంచంలో వెలిగిపోయే కొందరు తారల్ని అభిమానులు ఎంత పర్సనల్ గా తీసుకుంటారో తెలిస్తే అవాక్కు అయ్యే పరిస్థితి. తెర మీద వారు ప్రదర్శించేది నటనే అయినా.. దాన్ని వారు వ్యక్తిగతంగా తీసుకోవటమే కాదు.. వారి అభిమానానికి హద్దులు పెట్టేస్తుంటారు. ఇలాంటి ఇబ్బందులు హీరోయిన్లకు తరచూ ఎదురవుతుంటాయి. హీరోల మాదిరి.. హీరోయిన్లకు ఎల్లల్లేని స్వేచ్ఛ అంటూ ఉండదు. వారి పట్ల ఫ్యాన్స్ కు ఉండే అభిమానానికి తగ్గట్లు ఉండాల్సిన పరిస్థితి కొన్నిసార్లు తెగ ఇబ్బంది పెట్టేస్తుంది. అలా తాను పడిన ఇబ్బంది గురించి చెప్పుకొచ్చింది నాటి అందాల భామ.. యూత్ గుండెల్లో గూడు కట్టుకున్న ప్రీతి జింగానియా.ఆమె పేరు విన్నంతనే తమ్ముడు.. నరసింహానాయుడు సినిమాలు ఇట్టే గుర్తుకు వచ్చేస్తాయి. చలాకీగా ఉండే ఈ బబ్లీ గాళ్.. పక్కింటి అమ్మాయిలా.. మన ఇంట్లో మనకు మాత్రమే సొంతమన్న భావన కలిగించే ఉంటుంది. ఆమెపై అభిమానులకు ఉండే అభిమానం ఆమెను తెగ ఇబ్బంది పెట్టేదట. తాను సినిమాల్లో ముద్దుసీన్లు చేయటాన్ని తన అభిమానులు అస్సలు ఇష్టపడేవారు కాదని పేర్కొన్నారు. తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఎన్నో ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు.ప్రస్తుతం నిర్మాతగా మారిన ఈ నటి.. గత అనుభవాల్ని ఒకసారి గుర్తు చేసుకుంది. తనను అభిమానులు ఓన్ చేసుకోవటం బాగానే ఉన్నా.. తనను మోడ్రన్ దుస్తుల్లో చూసేందుకన్నా.. చీరలోనే చూడటానికి ఇష్టపడేవారని చెప్పింది. అంతేకాదు.. తాను ముద్దుసీన్లలో నటిస్తే.. ప్రేక్షకులకు.. అభిమానులకు నచ్చేది కాదని చెప్పింది. అయితే.. తనకు ఈ అభిమానం ఇబ్బందిగా ఉండేదని చెప్పింది. కెరీర్ లో అన్ని రకాల పాత్రలు చేయకుండా ఉండటం కష్టమేనని.. ఎవరికైనా పరిమితులు ఉంటే వారికి ఇబ్బందిగా ఉంటుందని గతాన్ని గుర్తు చేసుకుంటూ చెప్పింది. నటుడు పర్విన్ దాబాస్ తో పెళ్లి తర్వాత నటనకు గుడ్ బై చెప్పిన ఆమె.. ప్రస్తుతం నిర్మాతగా మారి ఓటీటీకి చిత్రాల్ని నిర్మిస్తోంది.



# ఐపీఎల్ ఫేజ్ 2 సందడి

ముంబై, ఆగస్టు 25, (న్యూస్ పల్స్)ఐపీఎల్ సెకండ్ ఫేజ్ కోసం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) సరికొత్తగా రెడీ అవుతోంది. ముగ్గురు కొత్త వారికి చోటు కల్పించి టీమ్‌ను మరింత బలోపేతం చేసుకుంది. ఇందులో భాగంగా లంక టాప్ స్పిన్నర్ వానిందు హసరంగ, పేసర్ దుష్మంత చమీరాతో పాటు బిగ్‌బాష్?లో దుమ్మురేపిన సింగపూర్? ప్లేయర్? టిమ్ డేవిడ్‌ను కొత్తగా టీమ్‌లోకి తీసుకుంది. ఆడమ్ జంపా, డానియల్ సామ్స్, ఫిన్ అలెన్ ప్లేస్‌లో ఈ ముగ్గుర్ని తీసుకున్నట్లు ఫ్రాంచైజీ శనివారం ప్రకటించింది. అయితే ఎవరూ ఊహించని విధంగా ఆర్‌సీబీ హెడ్ కోచ్ సైమన్ కటిచ్.. పదవి నుంచి తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపాడు. ప్రస్తుతానికి కొత్త కోచ్‌గా ఎవరిని నియమించకపోయినా.. డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా వ్యవహరిస్తున్న మైక్ హెస్సన్.. చీఫ్ కోచ్‌గానూ కొనసాగుతాడని ఫ్రాంచైజీ తెలిపింది. యూఏఈలో పరిస్థితులను బట్టి తాము టీమ్‌లో మార్పులు చేశామని హెస్సన్ తెలిపాడు. ‘చాలా రోజుల నుంచి మేం కప్ కోసం పోరాటం చేస్తున్నాం. టీమ్‌గా నిలకడను చూపిస్తున్నాం. ఇప్పుడు కూడా అదే కొనసాగించాలని కోరుకుంటున్నాం. అందుకే టీమ్‌లో మార్పులు చేశాం. హసరంగ, డేవిడ్, చమీరా కరెక్ట్ టైమ్‌లో రాకపోయి ఉండొచ్చు. అయినప్పటికీ మా పెర్ఫామెన్స్‌లో ఏమాత్రం తేడా ఉండదు. ఈ ఏడాది ఆరంభంలో ఎలా ఆడామో ఇప్పుడు దానిని కొనసాగిస్తాం’ అని హెస్సన్ పేర్కొన్నాడు. టిమ్? డేవిడ్?ను ఆర్?సీబీ తమ టీమ్?లోకి తీసుకోవడంతో ఐపీఎల్‌లోకి తొలిసారి ఓ సింగపూర్ క్రికెటర్ వచ్చాడు. 6 .5 అడుగుల పొడవు ఉండే టిమ్ డేవిడ్.. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో సింగపూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే వరల్డ్ వైడ్‌గా జరిగే టీ20 లీగ్‌లకూ అతను ఫ్రీలాన్స్ క్రికెటర్‌గా అందుబాటులో ఉంటాడు. ఇప్పటివరకు ఆడిన14 టీ20ల్లో 158 స్ట్రయిక్ రేట్‌తో 558 రన్స్ చేశాడు. బీబీఎల్, పీఎస్‌ఎల్‌తో కలిసి మొత్తం 42 మ్యాచ్‌లు ఆడగా, 1171 రన్స్ ఖాతాలో వేసుకున్నాడు. భారీ సిక్సర్లు కొట్టడంలో డేవిడ్ దిట్ట. సీనియర్ లెవెల్లో ఇప్పటికే 77 సిక్స్‌లు బాదాడు. 25 ఏళ్ల డేవిడ్.. బీబీఎల్‌లో హోబర్ట్ హరికేన్స్, పెర్త్ స్కార్చర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. డేవిడ్ తండ్రి రాడ్ డేవిడ్ కూడా సింగపూర్ మాజీ క్రికెటర్. సింగపూర్ పౌరసత్వం ఉన్న డేవిడ్ ఫ్యామిలీ.. పెర్త్?లో (ఆస్ట్రేలియా) స్థిరపడింది. ఆర్‌సీబీలోని మిగతా ఇండియన్ ప్లేయర్లు, సపోర్ట్ స్టాఫ్, టీమ్ మేనేజ్‌మెంట్ శనివారం బెంగళూరుకు చేరుకున్నారు. ఏడు రోజుల క్వారంటైన్ తర్వాత ఈ నెల 29న యూఏఈ బయలుదేరుతారు. మిగతా ఇంటర్నేషనల్ ప్లేయర్లు 29 నుంచి అక్కడికి చేరుకుంటారు.ఐపీఎల్14 రీస్టార్ట్‌కు టైమ్ దగ్గరపడుతున్న వేళ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ గుడ్ న్యూస్. ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్.. సెకండ్ ఫేజ్ మ్యాచ్‌లకు చెన్నైకు అందుబాటులో ఉండనున్నాడు. ఈ విషయాన్ని సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథన్ వెల్లడించారు. సీఎస్‌కే హేజిల్‌వుడ్‌ను 2020లో రూ.2 కోట్ల భారీ మొత్తానికి కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో మూడు మ్యాచ్‌లే ఆడిన తను ఐపీఎల్ 14 సీజన్ ఫస్ట్ ఫేజ్‌కు దూరంగా ఉన్నాడు. దీంతో జోష్‌కు రీప్లేస్‌మెంట్‌గా ఆసీస్‌కే చెందిన బెరెన్‌డార్ఫ్‌ను సీఎస్‌కే టీమ్‌లోకి తీసుకుంది. కానీ బెరెన్‌డార్ఫ్ ఒక్క మ్యాచ్‌లోనూ బరిలోకి దిగలేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190